


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 27 సెప్టెంబర్ 2025 | 18 పేజీలు


### షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- అధికారులతో కలిసి నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ సందర్శన.
- రైతులతో ముఖాముఖి.



**సూర్య మెట్‌పల్లి:-**
ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎస్సీ, ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి పరిశీలన, చెరుకు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



### "స్థానిక" ఎన్నికలు
# సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు (మిగతా 2లో)



### తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ
# సమానత్వ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

- నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. "చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదు. నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారి. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాటాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ" అని అభివర్ణించారు. "అరెస్టులు, జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ నిజాం బానిసత్వానికి తలొగ్గకుండా సాగు చేసిన భూమిపై హక్కుల కోసం రైతులతో (మిగతా 2లో)





## శ్రీ మహాలక్ష్మీ దేవి (స్కందమాత)
# అవతారంలో అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో

### వైభవంగా
# బతుకమ్మ సంబురాలు

- ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆడిపాడిన మహిళా అధికారులు, సిబ్బంది



**సూర్య రాజన్న సిరిసిల్ల**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యో గులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించగా, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, (మిగతా 2లో)



# షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది..

*(మొదటి పేజీ తరువాయి)*

సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్లసంజయ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ రఘునందన్ రావు, డైరెక్టర్ ఆఫ్ షుగర్ ఇండస్ట్రీస్ సిహెచ్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం చెరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు చెరుకు ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులతో ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది.ఇప్పటివరకు ఫ్యాక్టరీ ప్రైవేట్ ఆదీనంలో ఉండగా ప్రభుత్వం ఫ్యాక్టరీ పై ఉన్న 172 కోట్ల బకాయిలు తీర్చింది.పునః ప్రారంభించడానికి కావలసిన సాంకేతికంగా, స్థానికంగా ఉన్న సమస్యలపై అధికారులు ప్రభుత్వానికి నివేదించనున్నారన్నారు.జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, కోరుట్ల, కథలాపూర్,జగిత్యాల మండలాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని కొన్ని మండ లాలు, నిర్మల్ జిల్లా లోని కొన్ని మండలాల రైతులకు చెరుకు ఫ్యాక్టరీ పునః ప్రారంభించడం వల్ల ఎంతో లబ్ది చేకూరుతుందని తెలిపారు.ఇది వరకు చెరుకు రైతులు కామారెడ్డి లోని షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించేవారని తద్వారా రైతులపై రవాణా ఖర్చులు అధిక భారం అవుతున్న నేపథ్యంలో వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఫ్యాక్టరీ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.రైతులకు విత్తనాలు,సబ్సిడీ,మద్దతు ధర కల్పిస్తామని భరోసా కల్పించారు.వంద శాతం రైతులకు సహాయసహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు.ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలంటే రైతులు కనీసం 10 నుండి 15 ఎకరాలు చెరుకు సాగు చేయాలని కోరారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి రైతులు వరి, మొక్కజొన్న పంటలు అధికంగా పండిస్తున్నారని వాటితో పాటు పరిస్థితులకనుగుణంగా పంట మార్పిడి చేయాలని తద్వారా అధిక దిగుబడులు అందుతాయని తెలిపారు.

**- స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు మాట్లాడుతూ..**

ప్రభుత్వం నిర్వహించే బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖకు సీడ్స్, సబ్సిడీలు అందిస్తూ ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. చెరుకు పంటలను డ్రిప్ పద్ధతుల ద్వారా పండిస్తే అధిక లాభాలు ఉంటాయని అన్నారు.డ్రిప్ పద్ధతులను ఉపయోగిస్తే నీటి వినియోగం తగ్గి నీటి వనరులను కాపాడినట్లేనని పేర్కొన్నారు.ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన అనంతరం రైతుల చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ ఫ్యాక్టరీ వినియోగంలోకి రావాలంటే రైతులు 10 నుండి 15 వేల ఎకరాల చెరుకు సాగు చేయాలని కోరారు.స్థానిక రైతుల ఆసక్తి చూస్తే ఖచ్చితంగా మా అంచనాలకు మించి సాగు చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని కోరారు.సంబంధిత అధికారులతో చర్చించి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు.


**- వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు మాట్లాడుతూ..**

ప్రత్యక్షంగా చెరుకు ఫ్యాక్టరీని పరిశీలించిన అనంతరం రైతులు, కమిటీ సభ్యులతో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఇక్కడి రైతులు చెరుకు పండించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న రైతుల ఆకాంక్షను నెరవేర్చు న్నన్న. రాజకీయ నాయకులకు, అధికా రులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో చెరుకు పంట పండిస్తు న్నామని తెలిపారు. ఫ్యాక్టరీ మూతపడిన కూడా కొంతమంది రైతులు చెరుకు పండించి కామారెడ్డి లోని షుగర్ ఫ్యాక్టరీ కి తరలిస్తున్నారని తద్వారా రైతులకు రవాణా ఖర్చులతో పాటు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు.ప్రభుత్వం చొరవ చూపి ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులను ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ భూమి చెరుకు పంటకు అనుకూ లంగా ఉందని అధిక దిగుబడులను సాధించి ఫ్యాక్టరీ నిర్వహణకు తోడ్పడతామని తెలిపారు. ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు అందుతుందని వరద కాలువ వల్ల భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో మెండుగా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రాంతములో కోతుల బెడద ఎక్కువ ఉన్నందున అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.గత పది సంవత్సరాలుగా మూతపడిన ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించడం వల్ల రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీలో విత్తనాలు మరియు రవాణా ఖర్చులు భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు సంబంధిత జిల్లా అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ధీరత్వానికి.... తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ

**సూర్య, శంకరపట్నం**

ధీరత్వానికి.... తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ అని రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం బస్టాండ్ వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వామ్య పెత్తందారులపై పోరాడిన ఐలమ్మ సేవలు అమోఘమని, ఆమె తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నేటి తరం, ముఖ్యంగా మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, శంకరపట్నం మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, బిఎస్పీ పార్టీల మండల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం, పద్మశాలి సంఘం, ట్రాలీ, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు.





## కరాటే పోటీలో హుజూరాబాద్ వాసుల ప్రతిభ

**సూర్య, హుజూరాబాద్**

ఇటీవల జనగాం జిల్లా పాలకుర్తిలో జరిగిన తెలంగాణ స్థాయి బ్లాక్ బెల్ట్ శిక్షణ శిబిరానికి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ హస్సన్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరంలో హుజురాబాద్ కు చెందిన వారు ప్రతిభ కనబరచారని రాష్ట్ర కరాటే ఉపాధ్యక్షులు, కరాటే మాస్టర్ భూసారపు బాపురావు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగిన కరాటే శిక్షణ శిబిరంలో బ్లాక్ బెల్ట్ విభాగంలో హుజురాబాద్ కు చెందిన రొంటాల రాజ్ కుమార్, జూనియర్స్ విభాగం నుండి ఎలిగేటి రిషిక లు ప్రతిభ కనబరచారని తెలిపారు. రాజ్ కుమార్ బ్లాక్ బెల్ట్ ఐదవ డాన్ సాధించగా, కుమితి కట్టస్ వెపన్ లో రిషిక అత్యుత్తమ ప్రతిభ కనపరచగా వారికి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ హసన్ ఇస్మాయిల్, సినీ హీరో సుమన్ లు బెల్ట్ లు ప్రధానం చేశారని ఆయన అన్నారు. హుజురాబాద్ విద్యార్థులు బ్లాక్ బెల్టులు సాధించడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాగార్జున పాల డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు లు హర్షం వ్యక్తం చేశారు.

## "స్థానిక" ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాల తో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి (స్కందమాత) అవతారంలో అమ్మవారు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం, శ్రీ మహాలక్ష్మీ దేవి (స్కందమాత) అవతారంలో, రూపాయలతో (కరెన్సీ) అలంకరణలో భక్తులకు శ్రీ మహాదుర్గ అమ్మవారు దర్శనం ఇచ్చారు.శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ శ్రీ మహా లక్ష్మి అమ్మ వారి నిజ పాద దర్శనం చేశారు.

## తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ సమానత్వ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

*(మొదటి పేజీ తరువాయి)*

కలిసి ముందుండి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడమంటే తెలంగాణ రైతాంగ, బహుజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు.

## వైభవంగా బతుకమ్మ సంబురాలు

*(మొదటి పేజీ తరువాయి)*

సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల పై ఉత్కంఠ

### - ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపు

**సూర్య, హుజూరాబాద్**

త్వరలో జరగనున్న పంచాయతీరాజ్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల పై ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం త్వరలోనే ఎన్నికలు జరప డానికి సిద్ధపతుండడంతో 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఉంటా యన్న నేపథ్యంలో తమ గ్రామాలు ఎలాంటి రిజర్వేషన్లు వస్తాయని ప్రభుత్వ ప్రకటన పై ప్రజలు, రాజకీయ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా విశ్వసనీయ సమాచారం ప్రకారం హుజూరాబాద్ మండలంలో రిజర్వేషన్లు ఇలా ఉండనున్నాయని తెలుస్తుంది. ఎస్సీ కి నాలుగు గ్రామాలు, బిసి కి 8 గ్రామాలు, జనరల్ కు 8 గ్రామాలు ఉండనున్నాయని తెలిసింది. ఎస్సీ లకు కేటాయించనున్న గ్రామాలు అంబేద్కర్ నగర్, చెల్పూర్, కనుకులగిద్దె, సింగాపూర్, బిసిలకు కేటాయించనున్న గ్రామాలు బత్తులపల్లి, చిన్న పాపయ్యపల్లి, ధర్మరాజు పల్లి, జూపాక, కందుగుల, పెద్ద పాపయ్యపల్లి, పోతిరెడ్డి పేట, శాలపల్లి - ఇందిరానగర్ కేటాయించనున్నారు. జనరల్ కు మాందాడిపల్లి, రాజపల్లి, రాంపూర్, రంగాపూర్, సిర్సపల్లి, తుమ్మనపల్లి, వెంకట్రావుపల్లి, కాట్రపల్లి లు ఉండనున్నాయి. కాగా రిజర్వేషన్లు అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. చిన్న చిన్న మార్పులు ఉండవచ్చని ప్రచారం జరుగుతుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 27 సెప్టెంబర్ 2025 3


# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## - నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





**- జిల్లా పోలీసు కార్యాలయంలో...**

జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐలు రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ, ఎస్.ఐ లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ షురూ...

## - జిల్లాలో మొత్తం 48 దుకాణాలు - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-27 సంవత్సరం వరకు కొనసాగనున్న 48 మద్యం షాపులకు శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గెజిట్ విడుదల చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మెయిటింగ్ హాల్‌లో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



**- అక్టోబర్ 18 చివరి తేదీ...**

ఈ నెల 26వ తేదీన టెండర్ అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, అక్టోబర్ 18వ తేదీ ఆఖరి గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని కలెక్టర్ తెలిపారు.

## ఈ నెల 30న సద్దుల బతుకమ్మ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో ఈనెల 30న సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణంలోని కుల సంఘాల ఐక్యతతో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో పలు కుల సంఘాల నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సద్దుల బతుకమ్మ వేడుకల తేదీలను నిర్ణయించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ఈనెల 30 మంగళవారం రోజున సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని నిర్ణయించారు. రెండు రోజుల పాటు వేడుకలు నిర్వహించుకుంటే బాగుండదని అందరూ కలిసి ఒకరోజు నిర్వహించుకునేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం సత్తయ్య, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మదుపు విజయ భాస్కర్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అగ్గి రాములు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు చేపూరి శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షుడు దండు శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరు ప్రవీణ్, గడ్డం నరసయ్య, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు లోకుర్తి దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు లోకుర్తి దేవయ్య, పొన్నం దేవరాజు, లోకుర్తి అంజయ్య, శ్రీనివాస్, నగేష్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్, శ్రీరామ్ నాయక్, దినకర్, భగవంతం, జోగుల కాంతయ్య, రవి, నారాయణ పాల్గొన్నారు.

## లో లెవెల్ వంతెనలో ఇరుక్కున్న బండరాళ్ల తొలగింపు

### - ఎమ్మెల్యే కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు వద్ద వరద ప్రవాహానికి లో లెవెల్ వంతెన కింద ఇరుక్కున్న బండరాళ్లను కేటీఆర్ సొంత ఖర్చులతో న్యాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చొరవతో జెసిబి సహాయంతో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం తొలగించారు. లో లెవెల్ వంతెనలో బండరాళ్లు ఇరుక్కుపోవడంతో వంతెన పైనుండి నీరు వెళ్లి ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడంతో బండరాలను తొలగించారు. కేటీఆర్‌కు ప్రయాణికులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్ నాయకులు ధ్యానబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్ మీటింగ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణం స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి వనజ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లల విద్యా ప్రగతి గురించి చర్చించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ వారి వారి సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థినుల హాజరు శాతం, పరీక్షల ఫలితాలు, వారి క్రమశిక్షణ విధానం, ఇతర అకాడమిక్ విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు కళాశాల అభివృద్ధి కొసం, వారి పిల్లల సమగ్ర అభ్యసన కొసం ఇంకా చేపట్టవలసిన కార్యక్రమాలపై వారి వారి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము, కె సునీత, అఫ్రోజ్ సుల్తానా, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నవీన్ రెడ్డి, జబీఉల్లా, సునీత, గంగరాజు, కృష్ణవేణి, షాహిదా విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్‌ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు. ఐడీఓసీలోని మొదటి అంతస్తులో జిమ్‌ను ఏర్పాటు చేయగా, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పలువురు ఉద్యోగులతో సరదాగా టేబుల్ టెన్నిస్ ను కలెక్టర్ ఆడారు. అన్ని జిమ్ పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో శుక్రవారం శ్రీ దుర్గమాత కమిటీ ఆధ్వర్యంలో కుంకుమపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించగా, పలువురు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గాలిపల్లిలో వైద్య శిబిరం

### - చెవి, ముక్కు, గొంతుల వైద్య నిపుణులు రాక

**సూర్య, ఇల్లంతకుంట**



నేడు మండలంలోని గాలిపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ తలపెట్టినట్లు గాలిపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి కట్ట రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా పల్లె దవాఖాన/ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో చెవి ముక్కు, గొంతు, వైద్య నిపుణుల డాక్టర్లచే వైద్య శిబిరం కొనసాగుతుంది. ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పల్లె దవాఖాన పరిధిలోని గాలిపల్లి, తాళ్లపల్లి, పత్తికుంటపల్లె, కేశన్నపల్లె, ముస్కానిపేట గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ 130వ జయంతిని రజక మండల సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రజక సంఘం అధ్యక్షులు సుద్దాల నరసయ్య, వనపర్తి సతీష్ (ప్రధాన కార్యదర్శి), కొడగంటి గంగాధర్ (కోశాధికారి) చందుర్తి రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి మల్లయ్య, సంఘం సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసినటువంటి రజక సంఘం సభ్యులు, అలాగే చందుర్తి మండల నాయకులు, పాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, గొట్టె ప్రభాకర్, బైరబోని రమేష్, బత్తుల కమలాకర్, చిలుక పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో పిడుగుపాటుతో రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన వల్లంపట్ల పరుశురాం తన రెండు ఆవులను తీసుకొని కట్టపైన మేతకు వెళ్ళగా అక్కడే మేతమేస్తున్న ఆవులపై పిడుగుపాటు పడడంతో ఒక్కసారిగా రెండు ఆవులు ముత్యువాత పడ్డాయి. దీంతో సదరు రైతు పరశురాములుతో పాటుగా కుటుంబ సభ్యులు కన్నీరు మునిరిగా విలపిస్తున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 27 సెప్టెంబర్ 2025


# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## - నివాళులర్పించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చింతామణి కట్టపైన గల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా పేర్కొన్నారు. అణగారిన వర్గాల స్వాభిమానానికి చిహ్నమని ఆమె పోరాటమే నేటి తరాలకు ప్రేరణ కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ ఆశయాల సాధనలో కట్టుబడి ఉందని సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరి శెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుముక్ తదితరులు ఉన్నారు.

# పల్లె దవాఖానాతో మెరుగైన వైద్యం

## - ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం - ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**సూర్య మల్లాపూర్**

పల్లెదవాఖానాతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని వేంపల్లి గ్రామంలో 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని మండల వైద్యాధికారి వాహినీతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌దే అని మహిళల కోసం



నాడు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పల్లె దవాఖానలో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి గౌరి నాగేష్, మాజీ సర్పంచ్‌లు రంగు రామగౌడ్, మైదాస్ శ్రీనివాస్, నాయకులు బిట్ల నరేష్, కదుర్క నర్సయ్య, భుక్య రాజేందర్, ముద్దం శరత్, లింగస్వామి గౌడ్, దానవేని శేఖర్, ఏఎన్ఎం కోమల, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల పట్టణ కేంద్రంలోనీ పురానిపేట బ్రాహ్మణ వాడలో గల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలలో బతుకమ్మ పండుగ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను చాలా గొప్పగా వేడుకగా ఆనందోత్సవాల మధ్య కోలాహలంతో నిర్వహించుకుంటారని, ఈ పండుగకు ప్రత్యేకత ఉన్నదని కళాశాలల నిర్వాహకులు తెలియజేశారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో విద్యార్థులచే ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు





తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండుగలను చాలా వైభవంగా వేడుకగా నిర్వహించడం గొప్ప విషయమని వారి విద్యా విధానం, పండుగల సంస్కృతి సాంప్రదాయాల పట్ల వారు ప్రదర్శిస్తున్న ఆసక్తి చాలా ఆదర్శనీయమని అన్నారు. సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు నృత్యాలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ & అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలోని ఉన్న Govt. మెడిసిన్ స్టోర్స్‌ను జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా మెయిన్ స్టోర్స్ లోని పలు రకాల మందుల స్టాకు యొక్క రికార్డులను పరిశీలించారు.



సెంట్రల్ మెడిసిన్ స్టోర్,జగిత్యాల నుండి ఎప్పటికప్పుడు మందులు తెప్పించుకోవాలని పలు రకాల విష జ్వరాలు ప్రభలుతున్న దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన పలు రకాల యాంటీబయాటిక్, ఫీవర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్‌కు తెలిపినారు. తనిఖీలో భాగంగా మెయిన్ స్టోర్స్ లోని పలు రకాల మందులు నమూనాల సేకరించి టెస్టింగ్ నిమిత్తం లాబరేటరీ పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి, డాక్టర్ వినోద్, డాక్టర్ రమేష్, ఫార్మసిస్టు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్వస్థ నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వస్తు నారి ససక్తు పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని అందులో భాగంగా ప్రైవేట్ వైద్యుల సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో 35 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జమీందారి దౌర్జన్యాలను ఎదిరించిన వీర వనిత ఐలమ్మ

## - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**



చిన్న రైతు కుటుంబంలో జన్మించి జమీందారీ దౌర్జన్యాలను ఎండగట్టడానికి ఎదిరించి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

## - జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా వెనకబడిన తరగతుల ఆవరణంలో అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సునీత, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "బతుకమ్మ" కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**





ప్రభుత్వ జూని యర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో "బతుకమ్మ" కార్యక్రమమును ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే వేణు మాట్లాడుతూ, 9 రోజుల బతుకమ్మ చేసుకోవడం మన సాంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసుకున్నట్టు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు ఆటపాటలతో పాటు,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్, కళాశాల అధ్యాపకులు,జైపాల్ రెడ్డి,ప్రమోద్,బాలకృష్ణ రెడ్డి,జయశీల,అనిల్,తిరుపతి,నర్సయ్య, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత, వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు పోటీలు

**సూర్య,రాయికల్**

రాయికల్ ప్రణుతి జూనియర్ కాలేజీలో నెహ్రూ యువకేంద్ర,అనుపథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో విద్యార్థులకు ఏక్ పెడ్ మాకే నామ్‌లో





భాగముగా వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల పెంపకం,పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం కళాశాలలొ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజారెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ బండెల తిరుపతి, అనుపత యూత్ ప్రతినిధులు మోతె అంజయ్య, కట్కం మధు సూదన్, తోగిటి రాజేశం, కాలేజీ ఉపన్యసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## పెద్దపల్లి

శనివారం 27 సెప్టెంబర్ 2025 5


# ప్రారంభమైన నూతన మద్యం టెండర్ల ప్రక్రియ...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల నిర్వహణ కోసం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం నుండి మొదలయ్యింది. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అనంతరం అక్టోబర్ 23న లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు జరగనుంది. ప్రస్తుత దుకాణాల గడువు ఈనెల 30తో ముగుస్తున్న నేపథ్యంలో కొత్తగా కేటాయించే మద్యం దుకాణాల లైసెన్సు కాలపరిమితి 1 డిసెంబర్ 2025 నుండి 30 నవంబర్ 2027 వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2620 మద్యం దుకాణాలకు రిజర్వేషన్ ప్రకారం 15% గౌడ సామాజిక వర్గానికి, 10 శాతం ఎస్సీలకు, ఐదు శాతం ఎస్టీలకు రిజర్వ్ చేశారు. అయితే గతంలో రెండు లక్షలు ఉన్న లైసెన్సు ఫీజును ఈసారి మాత్రం మూడు లక్షలకు పెంచారు.

**- జిల్లాలో తొలిరోజు 5 దరఖాస్తులు**

పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న 74 మద్యం దుకాణాల నిర్వహణ కోసం దరఖాస్తులను శుక్రవారం నుండి పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలోని



జిల్లా మద్యపాన నిషేధ మరియు అబ్కారీ శాఖ కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి తెలిపారు. తొలి రోజు 5 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులు సమర్పించేవారు అవస రమైన దరఖాస్తు రుసుము, పూర్తి వివరాలతో పాటు అవసరమైన డాక్యుమెంట్లు జత చేయాలని సూచించారు. జిల్లాలో రిజర్వేషన్ ప్రాతిపాదికన 13 షాపులను గౌడ సామాజిక వర్గానికి, 8 షాపులను ఎస్సీలకు కేటాయించినట్లు తెలిపారు. అయితే కుల ధ్రువీకరణ పత్రం లేకపోయినా అండర్ టేకింగ్ ఇస్తూ దరఖాస్తు చేసుకోవచ్చని కానీ లక్కీ డ్రాలో దుకాణం దక్కించుకుంటే మాత్రం గడువులోగా పత్రాలను సమర్పించాలని అన్నారు. ఎక్సైజ్ చట్టం ప్రకారం గతంలో ఎక్సైజ్ ఆక్ట్ కింద శిక్ష అనుభవించిన వారు, లేదా నిబంధనలు ఉల్లంఘించిన వారు కొత్త దుకాణా లకు దరఖాస్తు చేసుకునే అర్హత ఉండదని స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు జరుగుతుందని ఎటువంటి అక్రమాలకు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి తెలిపారు.



# కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలి

**- జిఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావులు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో భాగంగా శుక్రవారం కమ్యూనిటీ హాల్ నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా



డుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని, కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం త్వరలోనే పదవీ విరమణ పొందనున్న సీనియర్ క్రీడా కారులను సన్మానించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1&2, రామగుండం-3, భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి. రావు, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జీడికే 11ఏ గనిలో ఘనంగా అమ్మవారి బోనాలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

శుక్రవారం రోజున జీడికే 11 ఏ గనిలో అమ్మవారి బోనాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత



వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుక విజయవంతం కావడానికి కృషి చేసి సహకరించిన మన గని అధికారులు, సూపర్వైజర్లు, కష్టపడిన కార్మికులు, కార్మిక సోదరిమణులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. భక్తి ఉత్సాహాలతో సాగిన ఈ కార్యక్రమంలో గని ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం పొందారు. కార్మిక సోదరిమణుల చురుకైన సహకారం, ఉద్యోగుల సమిష్టి కృషి వల్ల ఈ బోనాలు మరింత వైభవంగా నిలిచాయి.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధపూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. పూజారి విజయ సారథి వేద మంత్రోచ్చారణల నడుమ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్‌లు కళాశాల




ఆవరణలోని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయాలు, లైబ్రరీ, ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్లతో పాటు ల్యాబ్‌లు, బ్రాంచ్‌లలో ఆయుధపూజ ఘనంగా జరిగింది. కళాశాలలోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, జూనియర్ అసిస్టెంట్‌లు విజయ్ పాల్, సుప్రియ, ఒప్పంద సహాయ అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఉత్సవాల్లో తహసీల్దార్ ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఛత్రపతి శివాజీ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి మాత రూపంలో దర్శనం ఇచ్చారు. ఆ తర్వాత నిత్య పూజ నిర్వహించి, పూజకు వచ్చే మహిళలచే కుంకుమ అర్చన నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, ఆర్ఐ స్రవంతి, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన నాయకులు, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సాహిత్ కుమార్

**సూర్య- గోదావరిఖని**




పట్టణానికి చెందిన సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు చిట్యాల సాహిత్ కుమార్ నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డును అందు కున్నారు. ఈ మేరకు గురువారం రాత్రి హైదరాబాదులోని భాస్కర ఆడి టోరియం, బిర్లా ప్లానిటేరియమ్‌లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నేషనల్ టీచర్స్‌డేని పురస్కరించుకొని నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డ్సను ప్రధానం చేశారు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో తమిళనాడు, ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ఎంపికైన ఉపాధ్యాయులలో సాహిత్ కుమార్ ఉన్నారు ఉన్నారు. ఈ సందర్భంగా సాహిత్ కుమార్‌కు తెలంగాణ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురు షోత్తం, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సినీ నటులు పసునూటి శ్రీనివాస్, రఘు కారుమంచి నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు ను అందజేశారు. సాహిత్ కుమార్‌కు ఈ అవార్డు రావడం పట్ల రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు, పలు విద్యాసంస్థల అధి నేతలు వేరువేరుగా అభినందనలు తెలిపారు.

# వరద నీటిలో మునిగిన ఓసీపీ-2 కార్యాలయాలు, వర్క్ షాప్

**- ప్రతి సంవత్సరం ఇదే తంతు**

**- రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కార్యాలయాల్లోకి శుక్రవారం భారీగా వరద నీరు చేరింది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం మూలంగా ఓసీపీ-2 మేనేజర్ కార్యాలయం పక్క నుండి పోతున్న భారీ కాలువ లోని వరద నీరు



ఒక్కసారిగా కార్యాలయాల్లోకి చేరింది. దీంతో మేనేజర్ కార్యాలయం, మ్యాన్ వే మునిగిపోయింది. ఏంఎస్ఎఫ్ వర్క్ షాప్, క్యాంటీన్, బేస్ వర్క్ షాప్ లోకి వరద నీరు చేరింది. భారీ యంత్రాలు మునిగిపోయాయి. కార్మికులు విధుల్లోకి వెళ్ళడానికి వరదనీరు ఆటంకంగా మారింది. దీంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. స్థానిక అధికారులు రెస్క్యూ సిబ్బంది, స్థానిక సిబ్బంది వరద నీరు మళ్లింపు కు సహాయ చర్యలు చేపట్టారు. గండి పడిన కాలువ ని పూడ్చి వేశారు. వరద నీరు తో భారీ నష్టం వాటిల్లింది. జీఎం నరేంద్ర సుధాకరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ శర్మ, మేనేజర్ కె.వి.రామారావు తదితరులు సహాయ చర్యలు చేపట్టారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

## - ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా అసత్య ప్రచారాలు చేస్తూ హైదరాబాద్ లోనే ఉంటూ కాలం గడుపుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్ అన్నారు. శుక్రవారం ఆయన హుజురాబాద్‌లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ పట్టణాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తే అది తన ఘనతగా చెప్పుకుంటున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరు హాస్యా



స్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక పథకాలలో అవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరిపిన అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు జైలుకు వెళ్లక తప్పదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసమే అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉంటానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

**- ఫ్లెక్సీల తొలగింపు సరికాదు...**

హుజురాబాద్‌లో తన ఫ్లెక్సీలు తొలగించడం సరికాదని, తొలగించమని చెప్పిన వ్యక్తుల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. తనది విశాలమైన హృదయమని, ఇక్కడ జరుగుతున్న విషయాలను సిఎం దృష్టికి తీసుకొని వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తనతో వస్తే వారి పదవులు పోతాయని కొంత మంది ప్రచారం చేస్తున్నారని, అది అపోహ మాత్రమేనని అన్నారు. తనకు ఎలాంటి గ్రూపులు లేవని, కాంగ్రెస్ టికెట్ ఎవరైనా అడగవచ్చు అని అన్నారు. తాను చచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉండడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం నిరంతరం పనిచేస్తుంది

## - రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం
## - గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తాం
## - సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తమ పాలకవర్గం శాసశక్తుల కృషి చేస్తుందని రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని సింగల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి శుక్రవారం సర్వసభ్య సమావేశంలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నరసయ్య గడిచిన ఆరు నెలల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీల జమ,ఖర్చులను సమావేశంలో చదివి వినిపించారు.అనంతరం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10కోట్ల 18లక్షల 37వేల



రూపాయలను క్రాప్ లోన్ 3కోట్ల 35లక్షల 49వేల రూపాయల దీర్ఘకాలిక,కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందన్నారు.అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని ఆర్థిక అభివృద్ధి చెందుతూ, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు.గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8గ్రామాలలో మొత్తం 1లక్ష 33వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చెయ్యానున్నట్లు చెప్పారు.చిగురుమామిడి,ఇందుర్తి,రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందిస్తూ రైతులకు పటిష్టమైన చర్యలు ఇస్తున్నట్లు తెలిపారు.పాలకవర్గం కాలపరిమితిని పొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు సభ్యులు సభలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్ళపెల్లి తిరుపతి,కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,పేరాల లక్ష్మీ, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి, లింగయ్య, పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్స్‌లో MR లినాక్ ప్రారంభం


## - క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక ఖచ్చితత్వం

**సూర్య కరీంనగర్**

క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక సాంకేతికతను అందించడంలో యశోద హాస్పిటల్స్ మరో అడుగు ముందుకు వేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ బ్రాంచ్‌లో భారత్‌లోనే తొలిసారిగా ఎలెక్ట్రా యూనిటీ MR లినాక్‌ను ప్రారంభించింది. MR లినాక్ అనేది MRI, లీనియర్ యాక్సిలరేటం (లినాక్) సమ్మేళనం, దీని ద్వారా రేడియేషన్ ఆంకాలజీలో ఖచ్చితత్వం, వ్యక్తిగతీకరణ సాధ్యమవుతుంది. ముఖ్యంగా మెదడు, కాలేయం, ప్రోస్టేట్, రెక్టల్, గర్భాశయం, గర్భాశయ గ్రీవా క్యాన్సర్లు మరియు మృదు కణజాల కణితుల



చికిత్సలో MRI “బంగారు ప్రమాణం”గా నిరూపించబడింది. ఇతర ఇమేజింగ్ పద్ధతులతో పోలిస్తే MRI మృదు కణజాల వ్యత్యాసాన్ని స్పష్టంగా చూపిస్తుంది. అదనంగా CT స్కాన్ల మాదిరిగా అయనీకరణం కాని రేడియేషన్‌తో పని చేస్తుంది కాబట్టి రేడియోథెరపీ సమయంలో అదనపు రేడియేషన్ మోతాదుపై ఆందోళన అవసరం ఉండదు. ఈ హైబ్రిడ్ టెక్నాలజీ లక్ష్య కణజాలాలకు గరిష్ట రేడియేషన్ అందించి, చుట్టుపక్కల ఆరోగ్యకర కణజాలాలను రక్షించడంలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తుంది. క్యాన్సర్ చికిత్సలో కొత్త దిశగా MR లినాక్ యశోద హాస్పిటల్స్‌లో ప్రారంభం కావడం వైద్య రంగానికి మైలురాయిగా నిలిచింది.



# వైభవంగా దుర్గాదేవికి కుంకుమ పూజలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం నాగిరెడ్డిపూర్, లక్ష్మి దేవిపల్లి గ్రామాలలో భవాని, మహాలక్ష్మి ఉత్సవ కమిటీల ఆధ్వర్యం లో కుంకుమ పూజ, నవకన్య పూజలు శుక్రవారం అంత్యంత వైభవంగా నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. చిన్న పిల్లలు నవకన్య అవతారంలో అత్యంత కనువిందు చేశారు. ఉదయం నుండి మహిళలు దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఇట్టి కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన పురుమల్ల

**సూర్య కరీంనగర్ టౌన్**



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ పూలమాల వేసి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...“చాకలి ఐలమ్మ తెలంగాణలో స్త్రీ శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఆమె పోరాట స్ఫూర్తి ఈ తరం యువతకు మార్గదర్శకం. బలహీన వర్గాల కోసం, సమాజ హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయాలు. మనమంతా ఆమె స్ఫూర్తిని అనుసరించాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కరీంనగర్**



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 39 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పటేల్ సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుమల్ల ఉమశంకర్, సతినేని శ్రీనివాస్, యువ నాయకులు, చిలువేరి అఖిల్ పాల్గొన్నారు.

# సహకార సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**సూర్య - మానకొండూర్**



విశాల సహకార పరపతి సంఘం మానకొండూర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంఘం ఆవరణలో నిర్వహించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్యానిర్వహణ అధికారి పిలుపుమేరకు కార్యాలయం సిబ్బంది సంఘం ఆవరణలోని చెత్త చెదారం తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీఈవో పాకాల లక్ష్మారెడ్డి తోపాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్. ఇ. మేక రమేశ్ బాబు

**సూర్య కరీంనగర్ టౌన్**



వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు అత్యంత జాగ్రత్త వహించాలని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యల కోసం 1912 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. తడిగా ఉన్న స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, తెగిపడిన తీగలు తాకరాదని హెచ్చరించారు. రైతులు నాణ్యతలేని పంపు సెట్ల వాడకం ప్రమాదకరమని, కరెంట్ మోటార్లు, పైపులు, ఫుట్ వాల్వులు ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని స్పష్టం చేశారు. అన్ని పంపు సెట్లు, స్టార్టర్లు తప్పనిసరిగా ఎర్త్ చేయాలని సూచించారు. విద్యుత్ పనులు సొంతంగా చేయకూడదని, అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ ద్వారానే చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు మార్చడం, స్విచ్‌లు ఆపరేట్ చేయడం, తీగలు సరిచేయడం వంటి పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని రైతులకు సూచించారు.

# కెడిసిసి బ్యాంకులో బతుకమ్మ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కెడిసిసి బ్యాంకు ఆవరణలో శుక్రవారం మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు బతుకమ్మలను తయారు చేసి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ.... నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్యాం సుందర్ రెడ్డి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌లో కీలక అడుగు

## - మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం నాడు మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలను లాంఛనంగా ప్రారంభించారు.మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంచే ముఖ్య ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో, పోలీసు కమీషనర్ జెండా ఊపి బ్లూ కోల్ట్స్ విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన మహిళా పోలీసులకు ప్రభుత్వ స్కూటీలను అందజేశారు.పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



ఐపీఎస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని తెలిపారు. వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడం వంటి విధులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా త్వరలోనే అన్ని ప్రాంతాలలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు అందుబాటులోకి రానున్నాయని సీపీ వెల్లడించారు. మహిళల భద్రతకు, ప్రజలకు మరింత చేరువగా పోలీసులు ఉండటానికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైన్ లాంగ్వేజి శిక్షణ అభినందనీయం

**- ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి పనితీరు భేష్**

**- సంస్థ వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం పరిధిలోని కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఆ సంస్థ వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి శుక్రవారం సందర్శించారు. ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఇస్తున్న శిక్షణల వివరాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య అభివృద్ధికి కేంద్రంలో ఇచ్చిన శిక్షణ వివరాలను తెలిపారు. సైన్ లాంగ్వేజి శిక్షణ గురించి వైస్ చైర్ పర్సన్ వివరాలు అడిగారు. ఈ శిక్షణ కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది,బధిర విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలతో నిరంతరం కమ్యూనికేషన్ అవసరమైన ఉద్యోగులు, అధికారులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు బ్యాచీలలో శిక్షణ పూర్తి చేసామని, మరింత మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ సహకారంతో శిక్షణ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ని వైస్ చైర్ పర్సన్ శాంతి కుమారి అభినందించారు.ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, శిక్షణ విధానం, శిక్షణకు అవసరమైన ఉద్యోగుల ఎంపిక తదితర వివరాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**- పాల్గొన్న కలెక్టర్, మున్సిపల్ కమీషనర్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలో పోలీస్ హెడ్ క్వాటర్స్ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ భూస్వాములు, నిజాంలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరత్వాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మండలం నగునూర్ లోని పరివార సమేత శ్రీదుర్గా భవానీ ఆలయంలో దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో ఐదవ రోజైన శుక్రవారం వారం దుర్గాభవానీ అమ్మవారు లలిత త్రిపుర సుందరి అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుషష్ట్యుపచార పూజ, చండీహెూమం కన్యాసువాసినీ పూజలు జరిగాయి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహెూమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, మాజీ కార్పోరేటర్లు వంగళ శ్రీదేవి, ఆకారపు భాస్కర్ రెడ్డి, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు రాచమల్ల ప్రసాద్, తొడుపునూరి వేణుగోపాల్, పల్లెర్ల శ్రీనివాస్, చీకటిమల్ల అశోక్‌కుమార్, పడకంటి వినోద్, అంజనేయులు భక్తులు పాల్గోన్నారు.

## బీసీ సంక్షేమ యువజన సంఘం ఎన్నిక

**- జిల్లా ఉపాధ్యక్షులుగా మార్క రాజు గౌడ్ నియామకం**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మార్క రాజ్ కుమార్ గౌడ్ నీ బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మార్కరాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ సంఘం ఆజ్ఞానుసారం సంఘ నిబంధనలకు లోబడి త్రికరణ శుద్ధితో పనిచేస్తానని వారి నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత హెరిటేజ్ విద్యార్థి

**08 సూర్య కరీంనగర్**



ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని నిజాం కాలేజ్‌లో అండర్ 12 విభాగంలో జరగనున్న 17వ జాతీయ స్థాయి మినీ బాల బాలికల హండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశా లకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎ.హాస్య పటేల్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ బాలికల ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్టాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.మం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ,సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అమరేందర్, ఎస్.రాజు అభినందించారు.

## మినీ స్టేడియం మంజూరుకు క్రీడా మంత్రి హామీ

**- మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్రీడలు, యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో నియోజకవర్గంలో క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటుతోపాటు ఫిషరీస్ రీప్రొడక్టివ్ సెంటర్, సెట్ విన్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నియోజకవర్గంలో క్రీడలకు సంబంధించి సదుపాయాల కల్పన, క్రీడా సామాగ్రి సమకూర్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటిస్తూ మంత్రి వాకిటి శ్రీహరి కి మానకొండూర్ నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంటలో కోర్టు కోసం మంత్రికి వినతి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయవాదులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందించారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబుతో కలసి జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనికి స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జమ్మికుంటలో కోర్టు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదులకు అందరికీ మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, నక్క సత్యనారాయణ, మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, రవిగాంటి మధుబాబు,పిట్టల రాజేష్ అబ్బరవేణి రాజ కుమార్, యంగళ లింగ మూర్తి, వంశీకృష్ణ గూడెపు, గుండ వరప్రసాద్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్, గోపరాజు రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**



మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తల్లిదండ్రులకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరగే అవకాశం ఉందని ఆయన అన్నారు. పండుగల సమయంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. జరగబోయే సద్దుల బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. పండుగవేళ ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందజేయాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన కోరారు. మైనర్లకు ఎవరైనా బైకులు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, చట్టపరమైన చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరరాణి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ప్రతిమ మల్టీప్లెక్స్ ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బిజెపి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# సేఫ్ హాండ్స్ విత్ తెలంగాణ పోలీస్

## - నారి శక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పేరిట
## - ఘనంగా మహిళా పోలీస్ కాన్ఫరెన్స్ నిర్వహణ





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మహిళా పోలీసు సిబ్బంది, అధికారుల ఆత్మస్థైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా మహిళా పోలీస్ కాన్ఫరెన్స్ జరిగింది.'సేఫ్ హాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ – నారి శక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్' అనే ముఖ్య ఉద్దేశ్యంతో కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన మూడు రోజుల మహిళా నారీ శక్తి కార్యక్రమ సారాంశాన్ని జిల్లాలు, కమీషనరేట్లలో కూడా అమలు చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. "పోలీసు శాఖలో 33 శాతం మహిళా నియామకాలు జరుగుతుండడం వలన, బాధిత మహిళలకు మహిళా పోలీసులు అందుబాటులో ఉండటం ద్వారా వారికి మరింత ఆత్మస్థైర్యం లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా భాగస్వామ్యం పెంపు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంపొందించడమేనని సీపీ తెలిపారు. దీనిలో భాగంగా మహిళా పోలీసులను బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ధర్నాలు, రాస్తా రోకోలు వంటి శాంతి భద్రతల విధులతో పాటు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడంలో మరింత క్రియాశీలంగా భాగస్వామ్యం చేస్తామన్నారు. అలాగే, మహిళా పోలీసులు నిత్యం వారి విధుల్లో ఎదురయ్యే సమస్యలు, సందేహాలను అనుభ వజ్ఞులైన అధికారులచేత నివృత్తి చేసి వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యకరం దోహద పడుతుందని తెలిపారు.సీపీఆర్ శిక్షణ, ఇతర అంశాలపై అవగాహన..ఈ కార్యక్రమంలో భాగంగా, ఐ.ఎన్.ఏ. కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ వారి బృందం ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ (Cardiopulmonary Resuscitation) శిక్షణ అందించారు. క్షేత్ర స్థాయిలో ఉండే పోలీసులు ఫస్ట్ రెస్పాండర్స్గా ఉంటారు కాబట్టి, సీపీఆర్‌పై అవగాహన ఉండటం వలన అనేక ప్రాణాలను కాపాడవచ్చని సీపీ తెలిపారు.అంతేకాకుండా, ఈ కాన్ఫరెన్స్‌లో POSH (Prevention of Sexual Harass ment) చట్టం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వంటి ముఖ్య అంశాలపై మహిళా పోలీసులకు విస్తృతమైన అవగాహన, శిక్షణ కల్పించారు. ఈ కాన్ఫరెన్స్ మహిళా పోలీసుల వృత్తి పరమైన ఎదుగుదలకు, సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పోలీస్ కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి, శ్రీనివాస్ జి , వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు శ్రీలత , ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , కిరణ్,కమీషనరేటులోని మహిళా పోలీసు సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నార్ను




సూర్య
25 Sep 2025 - Page 1

ఆఖరి మజిలీకి అవస్థలు

- తుది వీడ్కోలుకు అష్టకష్టాలు
- సౌకర్యాల లేమితో ఇబ్బందులు.
- చీకట్లోనే తుది వీడ్కోలు..

సూర్య మెట్‌పల్లి:-

మృతుల ఆఖరి ప్రయాణం గౌరవంగా జరపాలన్నది అందరి ఆకాంక్ష. ఈ క్రమంలోనే గత ప్రభుత్వం పల్లెల్లో, పట్టణాల్లో వైకుంఠధామాల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. స్మశాన వాటికల్లో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ప్రత్యేక నిధులను కేటాయించింది. గ్రామాల్లో అయితే పల్లెకో వైకుంఠధామం, పట్టణాల్లో అయితే జనాభా ప్రతిపాదికన నాలుగైదు వైకుంఠ దామాలు ఉండేలా చర్యలు చేపట్టింది. కానీ వాటి నిర్వహణ మాత్రం అరకొరగా మారింది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో ఆఖరి మజిలీ లో అవస్థలే ఎదురవుతున్నాయి. 2లో



## స్మశానంలో వెలిగిన లైట్లు..

**సూర్య మెట్‌పల్లి:-**

సూర్య ఎఫెక్ట్

ఈ నెల 25 వ తేదీన సూర్య దినపత్రిక జిల్లా ఎడిషన్ లో (ఆఖరి మజిలికి అవస్థలు) అనే కథనం ప్రచురితం కావడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, డిఈ. నాగేశ్వర్ రావు ఆదేశాలతో మున్సిపల్ ఎలక్ట్రీషియన్ సిబ్బంది బోయవాడలోని హిందూ స్మశాన వాటికలో లైట్లు రిపేర్ చేసి వెలిగించారు. చీకటిగా ఉన్న స్మశానం లో రాత్రి పూట ఇబ్బందిగా ఉండేదని.సమస్యను గ్రహించి "సూర్య దినపత్రిక" లో కథనం ప్రచురితం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన "సూర్య దినపత్రిక విలేకరికి" స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. స్మశానానికి వెళ్ళే రోడ్డు బాగుచేయించి, స్మశానంలో నీటి వసతి కల్పించి స్నానాల గదులు నిర్మించాలని అధికారులను కోరారు.

## దుర్గామాతను దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలోని మార్కెట్ లో మహాశక్తి సేవాసమితి 2025 ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మంత్రిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుముక్త, రంగు అశోక్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.
## - ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**సూర్య మెట్‌పల్లి:-**



నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ.ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### - మోసానికి గురైతే1930 నంబర్ కి కాల్ చేయాలి
### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయనీ, గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మి ఎవ్వరూ తమ క్రెడిట్ కార్డ్ వివరాలు, ఓటీపీలు, పిన్ నంబర్లు చెప్పకూ డదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఆర్ బి, ఆక్సిస్, హదఫక్ తదితర ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు .ప్రజలు జాగ్రత్తలు పాటించకపోతే పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లేదా సందేశం ద్వారా వ్యక్తిగత వివరాలు అడగవు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే కాల్‌ను డిస్కనెక్ట్ చేసి, 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతేకాకుండా, అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు చేయాలి అని అనుమానాస్పద లింకులు, ఫేక్ యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసగాళ్లు పలు పద్ధతులు ఉపయోగిస్తున్నారని ఎస్పీ వివరించారు. బ్యాంకు ఉద్యోగులమని చెప్పి ఫోన్ చేసి. ఓ టి పి, పిన్, సి వి వి అడగడం, క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతామని, లోన్ మంజూరు చేస్తామని చెప్పి వ్యక్తిగత వివరాలు అడుగుతూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. మోసపోయినట్లు తెలిసిన వెంటనే బ్యాంకుకు ఫోన్ చేసి క్రెడిట్ కార్డును బ్లాక్ చేయించి, 1930 నంబర్ కి కాల్ చేయాలని సైబర్ క్రైమ్ పోర్టల్ www.cyber-crime.gov.in లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు.

### కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయములో గురువారంనాడు ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్, కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా సీపీ మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరించిన రజాకార్లకు, జమీందార్లకు, దొరలకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన భూపోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

## - పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల కేంద్రం లో నీ తెలంగాణ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త, రామగిరి మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని, అదేవిధంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ముందుకు నడవాలని అన్నారు.



చాకలి ఐలమ్మ రజక జాతిలో పుట్టినందుకు గర్విస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని,చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.అలాగే జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ను పెట్టాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్‌లో తప్ప ఏ గవర్నమెంట్ ఆఫీస్ లో జయంతి, వర్ధంతి చేయడం లేదని అన్నారు. ఇకనైనా అధికారికంగా అన్ని ఆఫీస్ లలో జరిపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు, రామగిరి రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షుడు పున్నం సమ్మయ్య, చెలికట్ల మల్లేష్, ఉల్లంగుల రాజయ్య, కొల్లూరు రాములు, ధర్మల చిన్న రాజయ్య, రవి, రాజు, సదయ్య, పూల లింగన్న, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### - నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో కలిసి జిల్లా కేంద్రాలలో ఐటిఐ లను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ATCగా ఏర్పాటు చేయగా శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చే ప్రారంభం కానున్న ఏటీసీ కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం దాదాపు 45 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఏటీ సీ కేంద్రానికి అవసరమైన సాఫ్ట్వేర్, యంత్రాలు, మానవ వనరులను సమ కూర్చడం జరిగిందని ,యువతకు వృత్తి విద్య నైపుణ్యం కలిగి ఉద్యోగాలలో తప్పనిసరి ఉపాధి అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు.నూతన సాంకేతికత తో విద్య బోధన,ప్రాక్టికల్ ATC ప్రత్యేకత అని,జగిత్యాల జిల్లా యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ నాయకులు మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్,ఎమ్మార్వో వరంధన్, MPDO రమాదేవి, ప్రిన్సిపాల్ రవీందర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు చాంద్ పాషా,శ్రీలత రామ్మోహన్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,యూత్ నాయకులు శరత్ రావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన నిరుపేద వ్యక్తి కొంతం గంగారం పశువుల కాపరిగా పనిచేస్తు జీవించేవారు.అతనికి స్వంత ఇల్లుకూడ లేదు,దీంతో సంఘ భవనం దగ్గర చిన్న పాకలో జీవిస్తున్నారు గత కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతనికి కాళ్లు చచ్చుపాడి పోయి చేతులు పనిచేయడానికి సహకరించక పోవడంతో వైద్యానికి,రోజు వారి భోజనం సరుకుల కోసం దాతలకు విజ్ఞప్తి చెయ్యగా అతని పరిస్థితి తెలుసుకున్న రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ నిత్యావసర సరుకులు బియ్యం ,కూరగాయలు,పప్పు,నూనె తదితర నెలసరి సామాగ్రి అందజెయ్యగా, ఎద్దండి ముత్యంపు రాజా రెడ్డి,మాజీ సర్పంచ్ వాసరి రవిలు కొంత నగదు అందజేశారు మరింత మంది దాతలు ముందుకచ్చి ఇట్టి వ్యక్తి కి సహాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్, బొమ్మకంటి అనిల్ కుమార్,చింతకుంట సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఆదర్శమే చిట్యాల ఐలమ్మ

**సూర్య సిరిసిల్ల టౌన్**

వీరోచితంగా పోరాడి మహిళలకు ఆదర్శంగా నిలిచిన చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు పలు పార్టీల నేతలు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో తనదైన పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐలమ్మ తెగువను పలువురు కొనియాడారు.నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పండించిన పంటను మాకే దక్కాలంటూ ఉద్యమించిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి మూషం రమేష్,కోడం రమణ,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము,రజక సంఘం పట్టణ అధ్యక్షులు దండు శ్రీనివాస్,తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు మైపాల్,బండి శ్రీనివాస్,దండు సురేష్,వేములవాడ శ్రీనివాస్,మధు,గౌరయ్య, రాగుల రాములు,మల్లేశం విక్రమ్,మహేందర్, శ్రీనివాస్,కంసాల మల్లేశం,మరుపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ మీటింగ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశమును సిరిసిల్ల ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.శుక్రవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో అకాడమిక్, విద్యా సంవత్సరానికి సంబంధించి కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలు,తరగతుల నిర్వహణ, విద్యార్థుల యొక్క అటెండెన్స్ లపై తల్లిదండ్రులకు వివరించారు.విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు ముందు సన్నద్ధం చేస్తున్నామని,విద్యార్థి 100% విజయంలో లెక్చరర్ పాత్ర ఎంత ముఖ్యమో తల్లిదండ్రులుగా మీ పాత్ర అంతే ముఖ్యమని అన్నారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులుగా మీ బాధ్యతను నెరవేర్చాలని మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతినిత్యం కళాశాలకు వచ్చేటట్టుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడిపల్లి కళాశాలలో పోషక అధ్యాపకుల సమావేశం

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం రోజు రాష్ట్రంలోని అన్ని కళాశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశంలో భాగం గా మేడిపల్లి మండల కేంద్రంలోని కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, పేరెంట్ కమిటీ చైర్మన్ నర్సిరెడ్డి లసమక్షంలో విద్యార్థుల తల్లిదం డ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ర్థులు ప్రభుత్వం అందించే ఉచిత విద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకొని హరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ప్రతి తరగతిలో సీసీ కెమెరాలు, విద్యార్థులకు ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ హాజరు, విద్యార్థులు ఐఐటి మెడిసిన్ లలో సీట్లు సంపాదించేలా ఉచిత ఆన్లైన్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల రాజు, అనీష్, రాంబాబు, సాయి కృష్ణ, విశ్వ ప్రసాద్, రాజశేఖర్, జ్ఞానేశ్వర్, నాగేశ్వరి, అరుణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

**సూర్య మల్యాల**



తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని, శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి లో వైద్యాధికారి డాక్టర్ మౌనికా నేతృత్వంలో మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బతుకమ్మలను సమర్పిస్తూ, పాటలు పాడుతూ ఆనందంగాపండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూబతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆరోగ్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీక. ఈ తరహా సంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### - నివాళులు అర్పించిన పలువురు నాయకులు

**సూర్య గంభీరావుపేట**

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్, కాంగ్రెస్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహమ్మద్ హమీద్, పాపగారి వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి రాజేందర్ రెడ్డి నాయకులు గంట అశోక్ తోట్ల మల్లేష్ యాదవ్ పలువురు నాయకులు రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుంది

### - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.కొత్తపల్లిలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అందె మమతతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు నిమ్మల అంజయ్య, మల్యాల రాజాగౌడ్, సుందరగిరి గంగరాజు, పెంట శేఖర్, గుండ మల్లేశం, ఆరె మల్లేశం గౌడ్, దుర్గం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికులకు రూ.1.03 లక్షల పెరఫార్మెన్స్ లింక్ రివార్డ్ బోనస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు చెల్లించే పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) బోనస్ దీపావళి బోనస్ చెల్లింపుపై న్యూఢిల్లీలోని హెూటల్ లెమన్ ట్రీ లో జాతీయ కార్మిక సంఘాలతో కోలిండియా యాజమాన్యం ,సింగరేణి యాజమాన్యం చర్చలు నిర్వహించారు. ఈ చర్చల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం కోలిండియాకు వచ్చిన లాభాల్లో కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ 1,03,000 రూపాయలు చెల్లించేందుకు సమావేశంలో కోలిండియా ప్రతినిధులతో పాటు సింగరేణి ప్రతినిధులు , జాతీయ కార్మిక సంఘాల ఏఐటీయూసీ , సిఐటియు , హెచ్ఎంఎస్ , బిఎంఎస్, ఐఎన్టియుసి నాయకులు ఒప్పందం కుదిరినట్టు సిఐటియు చర్చల కమిటీ సభ్యుడు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యూఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి డిడి రామ నందన్, సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి, వేజ్ బోర్డ్ సభ్యుడు మంద నరసింహారావు, ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఫోన్ ద్వారా తెలిపారు. గత సంవత్సరం కార్మికులకు 93750 రూపాయలు పిఎల్ఆర్ బోనస్ కోలిండియా , సింగరేణి యాజమాన్యాలు చెల్లించగా, ఈ సంవత్సరం రూపాయలు 9250 రూపాయలు అధికంగా ఒప్పందం చేయడం జరిగిందన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా యజమాన్యాలపై ఒత్తిడి చేసి,గత సంవత్సరం కన్నా 9250 రూపాయలు అధికంగా ఈ సంవత్సరం 1,03,000 వేల రూపాయలు పిఎల్ఆర్ బోనస్ సాధించుకోవడం జరిగిందని తెలిపారు. కార్మిక సంఘాల ఐక్యతగా ఉంటే ఈ విధంగా కార్మికులకు లబ్ధి కలుగుతుందని తెలియ జేయడానికి పిఎల్ఆర్ బోనస్ ఒప్పందం ఉదాహరణ అని తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది

### - చెరుకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం

### - బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు

**సూర్య మెట్‌పల్లి:-**



ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెరుకు రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, సన్నాహక సమావేశానికి వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు తో కలిసి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గంలో చెరుకు రైతులకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని తెరిపించడానికి అప్పుడు బీజేపీ ఆధ్వర్యంలో 2014లో 1000 మందితో మహాధర్నా నిర్వహించమని 2019 లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవి ంద్ ఆద్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ నుంచి బోధన్ చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర చేశామని. చెరుకు రైతుల ప్రయోజనార్థం భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉన్నదని రైతుల శ్రేయస్సును భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కోరుకుం టుందని అన్నారు. ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపించడం వల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని, ముత్యంపేట చక్కెర కర్మాగారం చైర్మ న్ కూడా కోరుట్ల నియోజకవర్గ రైతు బిడ్డకే ఇవ్వాలని.చెరుకు రైతులకు సబ్సిడీ పై విత్తనాలు అందించాలని, మొదటి విడతగా పెట్టుబడి సహాయం కింద ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని, ఫ్యాక్టరీలో గతంలో పని చేసిన కార్మికులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని,గతంలో ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికుల కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఆయన వెంట సురభి నవీన్ కుమార్, దొనికెల నవీన్, వడ్డేపల్లి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, తిరుపతి, దశరథం, సుంకేట విజయ్, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజుపాల్ రెడ్డి, పంచర్ విజయ్, బింగి వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు


## చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

### - చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్

**సూర్య కరీంనగర్**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో మెగాస్టార్ చిరంజీవిపై ఎమ్మెల్యే, సినీన టుడు బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలు తప్పు అని చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ తెలిపారు. వ్యంగ్యంగా మాట్లాడి చిరంజీవిని కించపరచడం మెగా అభిమానులకు బాధ కలిగించిందని అన్నారు.బాలకృష్ణ బేషరతుగా చిరంజీవికి క్షమాపణ చెప్పాలని, అసెంబ్లీ రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలు తొలగించాలని, ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అలాగే స్పీకర్ ప్రత్యేక చొరవతో అవమానకర వాక్యాలను తొలగించాలని డిమాండ్ చేశారు.



## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని , ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఇట్టి ప్రోగ్రాంలో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు , మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్ , రాపర్తి ప్రసాద్ ,ప్రవీణ్ , కటకం లోకేష్ , తొర్తి శ్రీనివాస్ , రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ , సంపత్ ఈస0పల్లి మహేష్, ముదిగంటి కుమార్, అరవింద్ ,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తల్లిదండ్రుల పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తల్లిదండ్రుల ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన ఇంటర్ విద్యను అందించుటకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కొడిమ్యాల కళాశాల మౌలిక వసతుల కొరకు 14 లక్షల రూపాయలు కేటాయించిందన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రగతితో పాటు వారి వ్యక్తి గత పురోగతిని వివరిస్తూ, పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా పంపిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని పేర్కొన్నారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ కళాశాల సౌకర్యాల కల్పన కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమలో అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ భవనంలో ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ పండించిన పంటను తమకే దక్కాలంటూ నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను సిరిసిల్ల భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ భవనంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మరుగున పడ్డ ఐలమ్మ జీవిత చరిత్రను తెలంగాణ వచ్చాక కేసీఆర్ బయటకు తీసి ఆమె గొప్పతనాన్ని నాలుగు కోట్ల ప్రజలకు తెలిసేలా చేశాడని గుర్తు చేశారు.తెలంగాణ సాధించిన తర్వాతే ఎంతో మంది మహానుభావుల జీవిత చరిత్రలు ఇప్పుడు పాఠ్యపుస్తకాల్లో నిక్షిప్తం అయి ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి కుంభాల మల్లారెడ్డి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరు శంకరయ్య, దార్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నీరు రావడం పై ఐఎన్టీయూసీ నాయకుల ఆగ్రహం

### - ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓసీపీ-2 లో వర్షం ప్రభావంతో వరద నీరు చేరడంతో అధికారుల నిర్లక్ష్యంపై ఐఎన్టీయూసీ నాయకులు ఆగ్రహం వెళ్లబుచ్చారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో కాలువ తెగిపోవడంతో ఓసీపీ-2 మైన్ మేనేజర్ ఆఫీస్, వెల్ఫేర్ సెక్షన్, క్యాంటీన్, మ్యాన్‌వే, సైట్ ఆఫీస్, సర్వే ఆఫీస్, ఎస్ఎంఈ సెక్షన్ పూర్తిగా నీటమునుగగా ఐఎన్టీయూసీ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, నాయకులు పరిశీలించారు. ఇలాంటి సమస్యలు మళ్లీ జరగకుండా యాజమాన్యం తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వుయ్యాల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు రిజర్వేషన్లు ఖరారు

### - నేడు నోటిఫికేషన్ విడుదల

**సూర్య కరీంనగర్**



జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను 17 దుకాణాలు గీత కార్మికులకు, 9 మద్యం దుకాణాలు ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 94 దుకాణాల్లో ఏయే దుకాణాలు గీత కార్మికులకు, ఎస్సీలకు రిజర్వ్ చేయాలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేశారు.జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణదారుల ప్రస్తుత కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ 30 న ముగియనంది. డిసెంబరు 1, 2025 నూతన టెండర్లు దారులను ఖరారు చేసేందుకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు.టెండర్ లో పాల్గొనేందుకు మూడు లక్షలు నాన్ రిఫండబుల్ అమౌంట్ డిపాజిట్ చేయాలన్నారు. 50 లక్షల రూపాయలు టెండర్ కి సంబంధించి 11 షాపులు 55 లక్షలకు టెండర్స్ సంబంధించిన 40 షాపులు 65 లక్షల టెండర్ కి సంబంధించి 43 షాపులు వేలంపాటలో ఉన్నాయన్నారు. అర్బన్ 21 రూరల్ 26 తిమ్మాపూర్ 14 జమ్మికుంట 16 హుజరాబాద్ 17 మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహిస్తామన్నారు.అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావుసిఐలు జి.రాము ఎస్.అశోక్, ఎస్.బాబా, ఎస్ఐలు మహమ్మద్ ఇషాఖ్ పాషా, విజయ్ ఎక్సైజ్ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## కరీంనగర్ టీఎన్జీవోలు సంఘం భవనంలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**





తెలంగాణ ఆడబిడ్డల ఆధ్యాత్మిక, సాంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కరీంనగర్ టీఎన్జీవోలు సంఘం భవనంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని టీఎన్జీవోలు సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, లక్ష్మీ కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేషాయి, ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం తదితరులు హాజరయ్యారు. మహిళా ఉద్యోగు లు తమ తమ బతుకమ్మలను తీసుకువచ్చి సాంప్రదాయ పాటలతో ఉత్సాహంగా ఆడిపా డారు. బతుకమ్మతో టీఎన్జీవోలు సంఘం భవనం కళకళలాడి ంది.ముఖ్య అతిథులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవం, సమైక్యతకు ప్రతీక అని, ఉద్యోగులు సాంస్కృతిక విలువలను కాపాడు తూ ఐక్యతను పెంపొందించడం ప్రశంస నీయం అని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి కిరీటమణి అని, ఉద్యోగులు, మహిళలు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.కార్యక్రమంలో టీఎన్జీవోలు సంఘం జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరికృష్ణ, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, నగేష్ గౌడ్, సునిత, శైలజ, సుస్మిత, వెంకట్ రెడ్డి, అజ్గర్ అలి, కరుణాకర్, లవ్ కూమార్, కమలాకర్, శ్రీనివాస్, కామ సతీష్, గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, రోహిత్ తదితరులు కూడా పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

తొలి తరం తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను మానకొండూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం కృష్ణాపూర్ గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు దంపతులకు 1895 సెప్టెంబర్ 26 నాడు ఐలమ్మ జన్మించారన్నారు.1940లో దొరలు, దేశ్ పాండేలను, భూస్వాములు, పెత్తందారులు వివిధ రకాల పన్నులతో ప్రజలను పీడించడమే కాకుండా వారితో వెట్టి చాకిరి చేయించేవారని,భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువకు చాటి చెప్పి ప్రపంచ మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలను ఎదిరిస్తూ దున్నే వాడిది భూమీ అనే నినాదంతో ఒక నిప్పు కనికలాగా చాకలి ఐలమ్మ రక్తాన్ని చిందిస్తూ 10 లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేసిన వీరనారి అన్నారు.ఈ కార్యక్రమంలో పడాల సతీష్ గౌడ్,కొత్తకొండ నాగరాజు,గడ్డం సంపత్, తాల్లపెల్లి పర్శరములు గౌడ్, పిండి సందీప్,ఉండింటి అంజనేయులు,బొజ్జ రమేష్,తాల్ల రవీందర్,పిట్టల నరేష్ తదితరులు ఉన్నారు.

## వర్షానికి కాట్రపల్లిలో కూలిన ఇల్లు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ముప్పు స్వామి ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. మధ్య తరగతికి చెందిన తనకు కూలిన ఇల్లు తిరిగి నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని స్వామి కోరారు.

## సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనుగోలులో జాగ్రత్త

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరిక**

**సూర్య, శంకరపట్నం**



సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలుపై జాగ్రత్తలు వహించాలని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మొబైల్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో దొంగిలించిన ఫోన్లు బ్లాక్ మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయమవుతున్నాయని, అటువంటి ఫోన్లను కొనుగోలు చేసిన వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొవచ్చని, ఫోన్ రికవరి అయితే నష్టపోవచ్చని ఆయన తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధ్రువపత్రాలు, బిల్, రసీదు తప్పనిసరిగా తనిఖీ చేయాలని, నమ్మకమైన వ్యక్తుల నుండి మాత్రమే కొనాలని సూచించారు. చట్టపరమైన సమస్యల నుండి తప్పించుకోవడానికి ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## పెద్దమ్మ ఆలయంలో భద్రతా చర్యల పై సమావేశం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఉన్న పెద్దమ్మ దేవాలయం వద్ద భద్రతా ఏర్పాట్ల పై శుక్రవారం ముఖ్యమైన సమావేశం జరిగింది. ఈ సమావేశం కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆలయ చైర్మన్, పెద్ద మనుషులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెద్దమ్మ ఆలయంలో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని, సిసి కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పైన వివరించిన అంశాలు తప్పనిసరిగా ఉండేటట్లు ఆలయ నిర్వాహకులకు ఆయన సలహా ఇచ్చారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ చర్యలతో ఆలయం మరింత సురక్షితంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




## దుర్హంకారంతోనే సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు

**- ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యుడు జక్కనపల్లి గణేష్**

**సూర్య కరీంనగర్**




కుల దుర్హంకారంతోనే భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై సిద్దిపేట బార్ అసోసియేషన్ చెందిన ఇద్దరు న్యాయవాదులు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యుడు జక్కనపల్లి గణేష్ ఆరోపిం చారు. సిద్దిపేట జిల్లా న్యాయవాదుల వాట్సాప్ గ్రూప్ లలో సిద్దిపేట పట్టణానికి చెందిన మురలీమోహన్ రావ్ అను న్యాయవాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి "కనకపు సింహాసనంన..." అనే సామెత తో పోలుస్తూ అభ్యంతరకర పోస్ట్ పెట్టగా, దానిని పొద్దుటూరి శ్రీకాంత్ అనే మరో న్యాయవాది సమర్థిస్తూ "వెనకటి ఊరి శునకాలు మలం తినేవి, వెనకటి శునకాలు మళ్లీ వచ్చాయి అనుకోలేదు, ప్రస్తుతనికి ఢిల్లీలో ఒకటి లభ్యం అయింది" అని అసభ్యంగా వివరణతో కొనసాగించాడన్నారు. న్యాయవాదులు ప్రవర్తించిన తీరు న్యాయవ్యవస్థకు కలంకమని, వీరిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి సర్వోన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తి అయినప్పటికీ మనువాదులు ఆయనను అగౌరవ పరుస్తున్నారన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ వెంటనే నిందితులను ప్రాక్టీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.

## కోతుల గ్రూపుల వైర్యం. కుక్కల గుంపుల వైర్యం.

**- కొట్లాడుకున్న కోతులు, కాలిన కరెంటు మీటర్లు**

**సూర్య చిగురు మామిడి**





చిగురుమామిడి మండల కేంద్రంలో కోతుల గ్రూపులు వార్డుల వారీగా కైవసం చేసుకుని దర్జాగా ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి. ఓ పక్క శనకాలు, ఓ పక్క కోతులు వీటిని పట్టించుకునే నాథుడు లేరని పాఠశాలకు వెళ్లే పిల్లలు, కాలేజీకి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు, రోడ్డుమీదికి పోవాలన్న భయం ఇంట్లో ఉండాలన్న భయం, ఇంట్లో ఉన్నంతసేపు తలుపులు గడియ పెట్టుకొని ఉండాలి, రోడ్ మీద నడవాలంటే ప్రాణాలు అరచేతులో పెట్టుకొని భయం భయంగా వెళ్లాల్సి వస్తుంది. చిన్న పెద్ద తేడా లేకుండా కోతులకు కుక్కలకు భయపడుతూ బ్రతకాల్సి వస్తుంది. చిగురుమామిడి ఒకటవ వార్డులో సూరం బాల్ రెడ్డి అనే వ్యక్తిని వారం రోజుల క్రిందట కరవడంతో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొని ఇంటిలో ఇంజక్షన్లతోపాటు మందులు వాడుతున్నాడు ఈ సంఘటన మరువకముందే శుక్రవారం తెల్లవారుజామున రెండు కోతుల గుంపుల మధ్య కొట్లాట బీభత్సంగా జరగడంతో 11/%ఎజ% మెయిన్ లైన్ మీద ప్రమాదవశాత్తు కోతి పడటంతో షార్ట్ సర్క్యూట్ గురై 14 కరెంటు మీటర్లు కాలిపోగా టీవీలు, ఫ్రిడ్జిలు పనిచేయకుండా పోయినట్లు సమాచారం కాగా తరచు కోతుల బారి నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిగురుమామిడి మండలంలోని ఏ గ్రామంలో చూసినా కోతుల భయం (శునకాల) కుక్కల భయం. కుక్కలకు గాని కోతులకు గాని సంతానోత్పత్తి అధికం కాకుండా ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి వాటి వాటి సంతనూత్పత్తి అధికం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం స్పందించి వెంటనే కోతుల బెడద నుండి, కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

## దుర్గాదేవికి కుంకుమ పూజలు

**సూర్య, వీణవంక**



దుర్గాదేవి శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో దుర్గాదేవి అమ్మవారికి కుంకుమ పూజలు భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమానం తరం కమిటి సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చెడగొట్టు వానలు.... తీవ్ర ఆందోళనలో రైతన్నలు

**సూర్య, వీణవంక**

ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు ప్రతి ఏటా చివరికి పంటలు చేతికొచ్చే సమయానికి తీవ్రంగా నష్టపోతున్నారు. గత కొద్ది రోజుల నుండి వాతావరణంలో మార్పులు చెందడంతో వర్షాలు విరివిగా కురువడంతో పత్తి, వరి మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన తెల్ల బంగారం చేనులో తడిసి నల్లబడి ముద్ద అవుతోంది. ఇలా తడిసిన పత్తికి మార్కెట్ లో సరైన ధర పలకకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

**- తడిసిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి...**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి





చెందిన పోతరవేన శ్రీనివాస్ యాదవ్ తనకున్న మూడేకరాలలో పత్తి పంట సాగుచేస్తున్నాడు. ఇప్పటి వరకు ఎరువుల మందుల కోసం ఒక్కొక్క ఎకరా పై 30 వేల రూపాయల పెట్టుబడి పెట్టా డు. వాతావరణం అనుకూలించిందని పత్తికి మందులు స్ప్రే చేస్తే వానలు కురువడంతో మళ్ళీ చేనుకు స్ప్రే చేయాల్సి వచ్చింది. మొదటి దశలో, ప్రస్తుతం చేతికందే పత్తి అంతా కూడా చెడగొట్టు వానల వల్ల నల్లబడి, తడిసి పోయి ంది. ఈ సందర్భంగా ఆయన తడిసిన పత్తికి మార్కెట్ లో సరైన గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించి రైతులను ఆదుకోవాలని తెలిపారు.





## చాకలి ఐలమ్మ పోరాట పటిమ తెలంగాణ పౌరుషానికి ప్రతీక

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజాం ప్రభుత్వ పై తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీకా అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి రజక సంఘ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా స్వామ్యవాదులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రజలు గుండెలో నింపుకొని కొనసాగాలని, చాకలి ఐలమ్మ ను నేటి మహిళలు స్ఫూర్తి పొంది ఆమె బాటలో నడవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొలిపాక సార య్య, కొలిపాక శంకర్, యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు నిమ్మటూరి సాయి కృష్ణ, పోచయ్య, శ్రీనివాస్, గోపు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, కొండ్ర నరేష్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, సునీత, పుష్పలత, రజక సంఘం మహిళ అధ్యక్షురాలు కొలిపాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రమ, రాధ, భూలక్ష్మి, బాలరాజు, ప్రజాసంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలకమారి శ్రీనివాస్, సదానందం, రావుల వేణు, నల్ల సుమన్, తూర్పాటి రాజు, ప్రభాకర్, కొలిపాక శ్రీనివాస్, బి. సారయ్య, వాసు, వెంకటస్వామి, వెంకన్న, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావు పేటలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, రామడుగు**



వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలను రామడుగు మండలం గోపాల్ రావు పేట రజక సంఘం అధ్యక్షులు పైండ్ల హనుమంతు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం రజక సంఘం అధ్యక్షులు ఎడవల్లి మల్లేశం జగిత్యాల జిల్లా రజక సంఘం జనరల్ సెక్రెటరీ లింగంపల్లి రాజేశం గోపాల్ రావు పేట రజక సంఘం నాయకులు లింగంపల్లి అంజయ్య పైండ్ల తిరుపతి పున్న కనకయ్య పైండ్ల హనుమంతు వర్కోలు మల్లేశం పూసల మల్లయ్య రామచంద్రాపూర్ గ్రామ రజక సంఘం నాయకులు మరియు సర్వారెడ్డిపల్లి రజక సంఘం నాయకులు ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.



## పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు అవసరం

**సూర్య, హుజురాబాద్**

పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదం డ్రుల సహకారం, తోడ్పాటు అవసరమని హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థి కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, వచ్చిన విద్యార్థులకు క్రమశిక్షణతో తమ అధ్యాపకులతో ఉత్తమ బోధన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాలేజీ కి వచ్చే సమయం లో పిల్లల ఆహారపు అలవాట్లు, మత్తు పదార్థాల ప్రభావం గురించి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఇంటి పని చేస్తున్నారా లేదా పరీక్షలకు సిద్ధం అయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ప్రతి తరగతిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, హాజరు కూడా ఫేస్ రికగ్నేషన్ ద్వారా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మంచి గ్రంథా లయం, క్రీడల, సాంస్కృతిక అంశాలతో వారికి అన్ని రకాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల తరుపున యం. వెంకటే శ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధిని కోరుకునేది కేవలం గురువులు మాత్రమేనని, విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలంటే క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యా పకులు ప్రసాద్, సుగుణ, తులసీదాసు, రాజశేఖర్, వాసుదేవా రావు, మల్లారెడ్డి, మురళీ మోహన్, రమణ, సాయి చరణ్, రాజేందర్, రామ్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం హుజురాబాద్, జమ్మికుంట లకు నిధులు మంజూరు చేస్తే తన వల్లనే నిధులు వచ్చాయని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెప్తున్నాడని, బోగస్ ప్రచారాలు ఆయన మానుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శు క్రవారం వీడియో లో ఆయన మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇస్తే తన ఘనత అని చెప్పుకోవడం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్సీగా, విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చావో చెప్పేంత ధైర్యం ఉందా...? ఆయన అన్నారు. 20 నెలల్లో ఇంచార్జిగా 30 కోట్లతో పాటు, ఎస్డిఎఫ్ 10 కోట్లు, ఐటిఐ కాలేజీ మంజూరు తో పాటు హుజురాబాద్ మున్సిపాలిటీకి కోటి 8 లక్షలు మంజూరు తాను చేయించానని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి సంబంధించి రూపాయి నిధులు కూడా విడుదల కాలేదని అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పిహెచ్‌సిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో కేశవపట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా వైద్యులు, ఆశా కార్యకర్తలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పిహెచ్‌సి ఆవరణలో బతుకమ్మలను ఒకచోట ఉంచి మహిళలు సంతోషంగా ఆడిపాడి బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా కోలాట నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రావణి, శ్రావణ్ కుమార్, సురేష్, సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## గన్నేరువరం యాస్వాడ మార్గంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**- గన్నేరువరం గ్రామ ప్రజల డిమాండ్**

**సూర్య, గన్నేరువరం**

మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం గన్నేరువరం యాస్వాడ మార్గంలో నిర్మిం చాలని డిమాండ్ చేస్తూ గన్నేరువరం గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు . ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ యాస్వాడ మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే మండల ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని , జిల్లా కేంద్రానికి దూర భారం తగ్గుతుందని అన్నారు. చొక్కా రావుపల్లి వద్దు గన్నేరువరం ముద్దు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మీ లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్నోహన్ రావు, బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, నాయకులు , గంప వెంకన్న, కటకం తిరుపతి, బుర్ర తిరుపతి గౌడ్, నేత సుధాకర్, చింతల శ్రీధర్ రెడ్డి , బూర వెంకటేశ్వర్లు, పుల్లెల రాము , గొల్లపల్లి రవి పుల్లెల జగన్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య, వీణవంక**



వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శు క్రవారం అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు అంగరంగా నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశానుసారం తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ కే. రాజి రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి శిక్షణ అందించబడుతుందని తెలిపారు. పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి కళాశాలలో వారానికి ఒకరోజు స్పోర్ట్స్, గేమ్స్, హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కళాశాల మౌళిక వసతులు, మైనర్ రిపేర్ కొరకు వీణవంక జూనియర్ కళాశాలకు రూ. 5,30,000 మంజూరు చేయడం జరిగిందని, దీంతో కళాశాలకు పదివేల రూపాయలు స్పోర్ట్స్ మెటీరియల్ ను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బహ్రెయిన్లో వీర్నపల్లివాసి మృతి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన దేవోల్ల హనుమంత్ బహ్రెయిన్లో శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య సుమలత ఇద్దరు ఆడపిల్లలు– లాస్య (6), హిందూ (8) ఉన్నారు. కాగా, బతుకుదెరువు కోసం హనుమంత్ 16 నెలల క్రితమే బయటిదేశం వెళ్లాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని, మృతదేహాన్ని వెంటనే ఇండియాకు వచ్చేలా చూడాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్‌లో శిక్షణ

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా–1 ఆధ్వర్యంలో పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో మహిళలకు, పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ లో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ద్వార నిరుద్యోగ యువతకు వివిధ రకాల వృత్తి శిక్షణ



తరగతులను అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో అనేక మంది యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇక్కడి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో సింగరేణి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడున్న పోటీ ప్రపంపంచం లో ఇట్టి కోర్సుల ద్వారా అనేక ఉద్యోగ, ఉపాది అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిఎం కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిజియం జివిటిసి డినేల్ కుమార్, దశరథం, ఖాన్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హన్మంతరావు, డి.వై.ఎస్పి వేణుగోపాల్, కృష్ణ మురళి, కుమారా స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్.**
కోరుట్ల డివిజన్ కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె



విగ్రహమునకు కోరుట్ల పట్టణ నేతలందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ ఆమె సేవలను కొనియాడారు. వీర వనిత ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేటి యువత మహిళలు ముందుకు సాగాలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రతిమ స్ఫూర్తి దాత వీరవనిత చాకలి ఐలమ్మ నేటి యువతరానికి ఆదర్శప్రాయమని ఆమె ఆశయ సాధనను కొనసాగిద్దామని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలన కోసం నాటి ఆంధ్ర మహాసభకు పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మగ్దుం మొయినుద్దీన్ ఆధ్వర్యంలో దున్నే వాడికే భూమి కావాలని సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ అప్పటి నేతలందరికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. నేడు రజక సభ్యులందరూ ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని హక్కుల కోసం కూలి కోసం సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఉద్యమించాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నేతలు,రజక కుల సంఘ సభ్యులు,సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నేత చింత భూమేశ్వర్,సిపిఎం నేతలు,కొంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబీకులను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**
కొడిమ్యాల మండలం లోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల మహేష్ నానమ్మ, నల్లగొండ గ్రామానికి చెందిన



మాజీ సర్పంచ్ దండు నరసవ్వ,సామల అంజయ్య తండ్రి నర్సయ్య, చెప్యాల గ్రామానికి చెందిన కడకుంట్ల లక్ష్మమ్మ, సుద్దాల నరసయ్య, మందల బాపురెడ్డి వివిధ కారణాలతో మృతిచెందగా మృతుల కుటుంబీకులను చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ పర్ల పెల్లి ఆనందం, మాజీ సర్పంచ్ లు పిల్లి మల్లేశం,అక్కు పెల్లి రాజేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు సురుగు శ్రీనివాస్,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కొత్తూరి స్వామి,గంగాధర సురేష్,గుంటి తిరుపతి, విద్యాసాగర్ రావు, నాయకులు పర్లపల్లి ప్రభుదాస్, మొగిలి పాలెం రమేష్, రామంచ లక్ష్మణ్, జవ్వాజి గణేష్ గౌడ్, బండి రాజేందర్ గౌడ్, గోలి ఐలయ్య, శ్రీనివాస్, రాచకొండ చంద్రమోహన్, ఎలా గుర్తి రవీందర్, నవీన్, మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంతోష్ నగర్ దుర్గ దేవి ఉత్సవాలు ఘనంగా.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**
8వ కాలనీ సంతోష్ నగర్ 17వ డివిజన్‌లో సంతాన గణపతి దుర్గ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం లక్ష్మీ కుంకుమ



పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరగగా, సాయంత్రం దుర్గ దేవి పల్లకి సేవ నగర పూర వీధుల గుండా వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రకటించింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ కోరింది.ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, మహేష్, కుమార్, రవి, ఈశ్వర్, రమణ రెడ్డి, శ్రీనివాస్, సాయి, రాజేశ్వరి, మల్లిశరి, రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న జిఎంలు

**సూర్య సెంటినరీ కాలనీ**
సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గని నందు దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం చండీ



హోమం, మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు సతీసమేతంగా పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ పెంచలయ్య తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**
కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్.సి కాలనీ లో నివసిస్తున్న అగ్గిమల్ల కిష్టయ్య కుమారుడు అగ్గిమల్ల శ్రీనివాస్ అనారోగ్యం



తో మృతి చెందారు. ఈ విషయం ను నాగారం కారోబార్ సతీష్, పోట్ల శంకరన్న ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 2000/– ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్ తో పాటు పోట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో పల్లకి సేవ

**సూర్య బోయినపల్లి..**
మండలం తడగొండలో శ్రీ దుర్గా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ఐదవ రోజు మహాలక్ష్మి అవతారంలో పల్లకి సేవ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో



మహిళలు భక్తులు భవానీలు పాల్గొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని మహాలక్ష్మి కోరుతున్నారు.

## రాచరిక పాలన విముక్తి కోసం పోరాటం చేసిన దీర వనిత చాకలి ఐలమ్మ.

**సూర్యరాయికల్**
భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, రాచరిక పాలన అంతం కోసం పెత్తందారులపై పోరాటం చేసిన దీర వనిత చాకలి



ఐలమ్మ అని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ మండలం తాసిల్దార్ నాగార్జున, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ హాజర య్యారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం ,గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్,విద్యుత్ శాఖ అల్లీపూర్ లైన్ ఇన్స్పెక్టర్ జి అర్జున్,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం ఏ ముఖీద్,మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,గ్రామ నాయకులు చిలుముల గంగారం,సుతారి తిరుపతిరెడ్డి,రత్నాకర్ రావు,రాజగోపాల్, అనుమల్ల రాజ్ కుమార్, రజక సంఘ సభ్యులు రజక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "రాశి స్విఫ్ట్" పత్తి "ప్రదర్శన క్షేత్రం"

**- తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి**

**- రాశి సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్ వెంకటరమణారెడ్డి**

**సూర్య రామడుగు**
రామడుగు మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో మిల్క్ అంజిరెడ్డి పత్తి చేనులో రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్



డే క్షేత్ర ప్రదర్శనను రాశి సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలోఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాసి సీడ్స్ కంపెనీ టీఎస్ ఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుత లిరాశి స్విఫ్ట్ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్ రసం పీల్చుపురుగులను పచ్చ దోమ తెల్ల దోమ తామర పురుగులను సమర్థవం తంగా తట్టుకుంటుంది అని తెలిపారు..పత్తి తీత సులభం ప్రస్తుత కాలంలో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ "లిరాశి స్విఫ్ట్‌లిలి అనిరైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్. వెంకటరమణారెడ్డి డీలర్లు మార్కొండ రవికిరణ్ వరాల రవి ఈ ఎస్ ఓ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మంగళపల్లి వెంకట్రావుపల్లి చిట్యాలపల్లి గుమ్లాపూర్ దేశాయిపేట గ్రామాలకు చెందిన సుమారు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు..

## సర్పంచిగా యువకునికి అవకాశం కల్పించాలి.

**- కప్పల ప్రవీణ్**

**సూర్య ఎలిగేడు**
రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎలిగేడు సర్పంచిగా విద్యావంతుడైన తనకు అవకాశం కల్పించాలని కప్పల ప్రవీణ్ గ్రామ ప్రజలను కోరారు. శు క్రవారం ఎలిగేడులో విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలు, యువత, విద్యార్థులతో అనుబంధం కలిగి అందరి ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. యువతను, విద్యార్థులను సంఘటితం చేసి జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని తెలిపారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, విద్యుత్ సమస్యలు, గ్రామాభి వృద్ధి కోసం నిరసనలు, ధర్నాలు చేపట్టామని తెలిపారు. గ్రామఅభివృద్ధికి, ప్రజల కష్ట సుఖాలు పాలుపంచుకుంటానని తెలిపారు. ఎంబీఏ వరకు చదువుకున్న తనను గ్రామ అవసరాలు, పరిస్థితులపై అవగాహన ఉందన్నారు. ఎలిగేడు సర్పంచిగా అవకాశం కల్పించాలని కోరారు.

## దుర్గాదేవికి ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య ఎలిగేడు**
దుర్గా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని సుల్తాన్ పూర్ లో శుక్రవారం భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గ దేవి మండపంలో కుంకుమ పూజ చేసిన ఈ సందర్భంగా



దేవి శర్నవరాత్రి ఉత్సవాల కమిటీ తెలిపారు. శుక్రవారం పరమేశ్వరి అమ్మ వారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారని తెలిపారు. అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి ఒడి బియ్యం సమర్పించుకున్నారని తెలిపారు. ప్రతి రోజు జరుగుతుందని, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు.

# సమాజ సంఘటన కార్యమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## - కరింనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు

**సూర్య, ఇల్లంతకుంట**

మండలం లోని గాలిపల్లి గ్రామంలో సామ అంతవ్వ నరసింహారెడ్డి ఫంక్షన్ హాలులో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందన్నారు. 2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ఠ వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు



పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అనేక విజయలను సాధించిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్‌లో తయారైన టువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారన్నారు.క్రమశిక్షణ, త్యాగము సమర్పణ, పట్టుదల కలిగిన కార్యకర్తలను నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని అన్నారు.సమాజంలోని వ్యక్తులను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడమే సంఘం పని అన్నారు. పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం,గో ఆధారిత వ్యవసాయం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాటికొండ అంజయ్య, ఖండ కార్య వాహ్ తాటి పెల్లి మహేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సేవ ప్రముఖ్ బొల్లం ధనుంజయ, బాలనాగచారి, పల్లె లక్ష్మణ్, కాసం మహేష్, సింగిరెడ్డి రమణారెడ్డి, కుంభం సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణంపై కదలిక

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని గుల్లకోట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి, ప్రస్తుత భవన పరిస్థితిని నూతనంగా మంజూరై నిర్మాణ దశలో నిధుల లేమి తో అర్ధాంతరంగా ఆగిపోయిన నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మించి గ్రామస్తులకు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో గుల్లకోట గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం ఎండపల్లి మండల ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని పునః ప్రారంభించి పూర్తి చేయాలనే మంత్రి ఆదేశాలతో శుక్రవారం పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని మంత్రి దృష్టి కి తీసుకువెళ్లి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

**సూర్య, ధర్మపురి**



ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ సిబ్బంది శ్రమ దానంతో కోనేరును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కోనేరు పరిసర ప్రాంతాల లోని పిచ్చి మొక్కలను ఏరివేశారు. కోనేరులోని నీటిలోని చెత్తను శుభ్రం చేశారు. కోనేరును శుభ్రం చేస్తున్న సమయంలో కోనేరులో వేసిన బతుకమ్మ పువ్వులను సేకరించి అట్టి పూలను అగర్బత్తీల తయారీకి ఉపయోగించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బాలగంగాధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ మహేష్, టీఎంసీ జలంధర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులో మృతి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన ఎంపీడీవో

**సూర్య, కోరుట్ల రూరల్**

నాగులపేట గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ సందర్భంగా జరిగిన గ్రామసభలో పని స్థలంలో పని చేస్తుండగా మరణించిన ఉపాధి కూలి కుంట లక్ష్మి నర్సు కుటుంబ సభ్యులను మండలఅభివృద్ధి అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జనీల్, నవీన్ రెడ్డి, గంగనర్సయ్య, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల రాజన్న & మాజీ ప్రజాప్రతినిధులు అరెల్లి వెంకట్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, మేడిపల్లి**



మండల కేంద్రంలో శుక్రవారం రోజు వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిగా నేటి యువతరం ఆమె ఆశయాలకు అనుగుణంగా ముందుకు పోవాలని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నారాయణ, రాజేష్, వేములవాడ గంగరాజం, రాజం, శంకరయ్య, అంజయ్య, శేఖర్, రాజు, చేపూరి నాగ రాజు, పాశం నరసారెడ్డి, గోపురాజు రెడ్డి, కడతల వెంకటేష్, బద్దం రాజేందర్, సల్మాన్, బలగం రాజేష్, యాదం లక్ష్మయ్య, మరిపెల్లి జగన్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి శుక్రవారం భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్,చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటరమణ, కార్యదర్శి రాధారపు సత్యనారాయణ యువమోర్చా నాయకులు కలాల సాయిచంద్,రాజేందర్ రెడ్డి, రాహుల్ గౌడ్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న డిఎస్పీ

**సూర్య, జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రం లో జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో లలిత దేవి అలంకరణ లో దుర్గ దేవి ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము చెయ్యడం జరిగింది. అమ్మవారిని జగిత్యాల డి ఎస్ పి రఘుచందర్, టౌన్ సిఐ కరుణాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు పాల్గొన్నారు.

## 'నిండుకుండాల 'అన్నపూర్ణ' 3.31టిఎంసి లు నిల్వ

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ 3.05 సామర్థ్యం గల రిజర్వాయర్ లో 3.29 టిఎంసి ల నీటితో నిల్వతో నిండు కుండైంది.గత కొద్ది రోజుల నుండి ఎత్తిపోతలు నిల్పి వేయడంతో, ఎగువన వున్న రంగనాయక రిజర్వాయర్ కు అన్నపూర్ణ నుండి నీటిని నిల్పివేశారు.

## మహలక్ష్మికి కుంకుమార్చన

**- అమ్మవారికి పంచామృత అభిషేకాలు**

**సూర్య, ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో శుక్రవారం భక్తులకు అమ్మవారు మహలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు,భక్తులు అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు. పంచహారతులు, నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు.మండపంలో మహిళలు అమ్మవారి కి కుంకుమార్చన నిర్వహించి, అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహదారు రెడ్డవేన అజయ్ కుమార్, కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు, భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, జగిత్యాల**




తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వె త్తున ఎగిసే ఉద్య మానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట రమణ, A.O శశికల, ఆర్.ఐ లు కిరణ్ కుమార్,వేణు, సైదులు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, ఎండపల్లి**



ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం రవి గౌడ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పరామర్శించారు ,ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బిసగోని సత్యం,మహేష్,లక్ష్మణ్, వెంకట స్వామి,సంతోష్ ,శంకర్ ,భూమా గౌడ్, భీమరాజ్ సురేష్,స్వామి, బాబర్, అంజి,అప్రోచ్,రాజు,మల్లయ్య,రాకేష్ ,శ్రీనివాస్, గుండ మహేష్, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో రజక సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. మహిళలకే కాకుండా ప్రతిఒక్కరికి ఆమె జీవితం ఆదర్శ ప్రాయమని, స్ఫూర్తిదాయక మని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుండారపు రవీందర్, ప్రధాన కార్యదర్శి సట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మర్రిపల్లి రమేష్, కోశాధికారి మతాలపురం మహేష్, పోచాలు, తిరుపతి, గంగారాం, దేవరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మట్టి వీరత్వానికి ఐలమ్మ జీవితమే నిదర్శనం.

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట(01)**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని,ధిక్కార స్వభావం ,వీరత్వం చాటి చెప్పాయని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కొనరావుపేట మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ 130 వ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. 100 సంవత్సరాల క్రితం సబ్బండ వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని, జమీందారులకు పెత్తందార వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటమే నేడు చరిత్ర పుటల్లో ఆమె పేరు చిరస్థాయిలో



నిలిచిందన్నారు.గత ప్రభుత్వం పోరాట యోధులను ఎక్కడ కూడా గుర్తిచలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ పోరాటం బావి తరాలకు తెలిసేలా హైదరాబాద్ లోని మహిళ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు.

**- బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం**

వెనుకబడిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా ఉంటుందని,తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయాలనీ రాహుల గాంధీ ఆలోచనను ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర,భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల ఆకాంక్షలను రాహుల్ గాంధీ తెలుసు కున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు..దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక రోల్ మోడల్ గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు చెక్కపెల్లి చంద్రయ్య, మార్కెట్ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు లింబయ్య, ప్రభాకర్ రెడ్డి,రజక సంఘం నాయకులు జింక వెంకటి, లోకుర్తి లింబయ్య, దుంపేట నాగరాజు, నాయకులు నర్సింహా చారి, రాస రవీందర్ రెడ్డి,పల్లె రవీందర్ రెడ్డి, పాకాల వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సద్దుల బతుకమ్మ, దసరా పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని చందపల్లిలో అమృత్ 2.0 పథకం ద్వారా రూ. 1 కోటి 3 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ. 1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణం కంచర బావి వద్ద తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు.

### మున్నూరు కాపులకు అండగా ఉంటా. మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పిస్తూ అండగా ఉంటానని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య మంత్రి శ్రీధర్ బాబును శాసన సభ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని కాపులందరికీ అండగా ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంథని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జనరల్ స్థానంలో కాపు బిడ్డకు ఇచ్చినందుకు కాపు సంఘం నాయకులు ధన్యవాదములు తెలిపారు. పెద్దపల్లిలో కాపు సంఘానికి భవనం, వసతి గృహం స్థలం కేటాయింపుకు తక్షణమే స్పందించి ఆదేశాలిచ్చినట్లు ఎల్.రాజయ్య తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన శ్రీధర్ బాబు కలెక్టర్ కు ఫోన్ చేసి వెంటనే ప్రతి పాదనలు సిద్ధం చేసి సిసిఎల్ఏకు పంపించాలని ఆదేశించారు. అవసరమైతే నిర్మాణాలకు నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఎల్.రాజయ్య తెలిపారు. మంత్రి స్పందించిన తీరుకు మున్నూరు కాపు సంఘం నేతలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గుడిసె సదానందం

**సూర్య, వేములవాడ**



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

### బతుకమ్మ సంబరాలకు మహిళలు తరలి రావాలి.

**- మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు.**

**- సమావేశంలో పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని వనిత నలినీ కాంత్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సెప్టెంబర్ 29న హైదరాబాద్లోని సరూర్నగర్ లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని రాష్ట్రమంత్రి సీతక్క పిలుపునిచ్చారు.శుక్రవారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లతో జరిగిన సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని వనిత నలినీకాంత్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కహాజరయ్యారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని వనిత నలినీకాంత్ తెలిపారు.ఈ సమావేశం కు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా సాధికారిత,మహిళ కాంగ్రెస్ బలోపేతం పై సలహాలు సూచనలు ఇచ్చారని కామని వనిత -నలినీకాంత్ తెలిపారు.సెప్టెంబర్ 29 సరూర్నగర్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు భారీ ఎత్తున మహిళలు తరలివచ్చి పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చినట్లు ఆమె వెల్లడించారు.పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు స్థాయిలో 10 వేల బతుకమ్మలతో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు వెల్లడించారని ఆమె తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి చాటే ఈ వేడుకలు, తెలంగాణ యొక్క విశిష్టత తెలియపరిచే విధంగా మహిళలు పాల్గొనాలని ఈ సందర్భంగా కామని వనిత నలినీకాంత్ కోరారు.

### నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

**సూర్య, రాయికల్**



మండలం లోని రామాజీపేట్ నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మి అవతారం సందర్భంగా మహిళ భక్తులచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.గ్రామ పండితులు చెరుకు మధు శర్మ సమక్షంలో, కాదురి నితీష్ ఆచారి,గోవిందుల విష్ణు వర్ధన చారి ఆధ్వర్యంలో వేద మంత్రోచరణ ల అమ్మ వారి కుంకుమ పూజ వైభవోపేతంగా జరిగింది.ఇట్టి కార్యక్రమంనకు దాదాపు 250 మాతలు హాజరై పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవ దుర్గ సేవ సమితి సభ్యులు,దీక్ష స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

### అంజనీ యూత్ దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పంచముఖ హనుమాన్ ఆలయం వద్ద ఆంజనీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు 5వ రోజు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు భక్తులచే అమ్మవారికి అభిషేకములు అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సువాసినీలు సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ శ్రేణుల నివాళి

**సూర్య,వేములవాడ:**



వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.

# ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం

**- ప్రిన్సిపాల్ విజయలక్ష్మి - చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీ.టీ.ఎం**



**సూర్య.చందుర్తి**

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చందుర్తి మండలకేంద్రం లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న గ్రూప్ లకు సంబంధించి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కళాశాల లోని లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ భవిష్యత్తు కోసం శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇంట్లో చదివించాలని తెలిపారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో జూనియర్ కళాశాల మరింత బలపడి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు కళాశాల సమస్యలపై ప్రిన్సిపాల్ తో చర్చించగా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ నికి నివేదిక ఆధారంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బతకమ్మ వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకర్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ దసరాకు పెద్దలింగాపూర్ జిపి సిబ్బందికి నగదు అందజేసిన మాజీ సర్పంచ్ జిత్తు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఒక్కొక్కరికి తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ నగదును అందజేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో పని చేసే సిబ్బంది ఒక్కొక్కరికి రూ.ఒక వేయ్యి నగదును 7 గురికి రూ.7 వేల ను అందజేశారు. సిబ్బంది అతనికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జితెందర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పారిశుధ్య కార్మికులు తమ బాధ్యతలను చక్కగా నిర్వహించడం గర్వకారణమని వారి సేవలకు తనవంతు నగదు ను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.వారికి ఎల్లప్పుడు అందుబాటలో ఉంటూ అన్ని రకాలుగా సహాయ సహాకారాలు అందిస్తానని చెప్పారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య**

**సూర్య. ఇల్లంతకుంట**



చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు, పెద్ద లింగాపూర్ లోని చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దలింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్, రజక సంఘం అధ్యక్షులు శనిగరం కొమురయ్య, నాయకులు సావనపల్లి రాములు, సామ నరసింహ రెడ్డి, తడకపెల్లి రాములు, శనిగరం చంద్రయ్య, శ్రీనివాస్, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నతమైన స్థానాల్లో నిలుస్తారు

**- తహసీల్దార్. ఫారుఖ్ అహ్మద్.**

**- తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలి.ప్రిన్సిపాల్ దేవరాజు.**

**సూర్య. ఇల్లంతకుంట**



విద్యార్థిణి,విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువును ఇష్టంతో చదివితేనే ఉన్నత స్థానాల్లో నిలుస్తారని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల తహసీల్దార్ ఫారుఖ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్ లు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు అధ్యక్షతన కొనసాగింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసిల్దార్ ఫరూక్ అహ్మద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఏప్పుడు వారి పిల్లల భవిష్యత్తు కోసం దృష్టి సారించి వారికి బంగారు భవిష్యత్తు అందించే దిశగా చూడాలన్నారు.అదే విధంగా అధ్యాపకులు ప్రతి విద్యార్థి పై విద్యా బోధనలు అందించాలన్నారు.విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రొజెక్టర్,ఇతర పద్ధతుల ద్వారా బోధనలు అందించడం జరుగుతుందన్నారు. వారి తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోనీ మంచి ఫలితాలు పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ దండ్రులు,ఆర్ ఐ శశి, సురేష్,అధ్యాపాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి మహాలక్ష్మి అవతార దర్శనం

**- మండపాల వద్ద కుంకుమ పూజలు.**

**సూర్య. ఇల్లంతకుంట**



మండల కేంద్రం లో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి మండపంలో శ్రేష్ఠమైన, పుణ్యదినంగా భావించబడే శుక్రవారం శ్రీ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చింది.హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ దేవి మండపం వద్ద కుంకుమ పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఉత్సవ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజేష్ శర్మ , కమిటీ సభ్యులు, భవాని మాలధారులు,గౌడుగు హరి, వినయ్, రమేష్, సంతోష్, రామకృష్ణ, సుదీర్, సతీష్, శ్రీకాంత్,శ్రీనివాస్, చందు, సాయి, సన్నీ, విజయ్,గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కెవిపి ఎస్ రెండవ మహాసభలో జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా లంక నరేందర్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల గర్జనపల్లి గ్రామానికి చెందిన లంక నరేందర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కెవిపి ఎస్ రెండవ మహాసభలో జిల్లా కమిటీ సభ్యునిగా జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వారికి మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలొస్తాయి

**- సిద్ధంగా వుండాలి అధికారులు.**

**- జిల్లా అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ వై శశికళ**

**సూర్య. ఇల్లంతకుంట**



రానున్న స్థానిక సంస్థల ఎన్ని కలు రానున్నాయని అధికారులు, ఉద్యోగులు ఏర్పాట్లకు సిద్ధంగా ఉండా లని జిల్లా అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, ఇల్లంతకుంట ఎంపీడీవో వై శశికళ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మండలంలోని 199 పోలింగ్ ఆఫీసర్లకు, 78 మంది ఓపిఓలకు, మాస్టర్ ట్రైనర్ గుర్రం సందీప్ రెడ్డి నేతత్వంలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థ ఎన్నికలలో అధికారులు, సిబ్బంది విధులు ,ఎలా నిర్వర్తించాలో పూర్తిస్థాయిలో వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద, బ్యాలెట్ పత్రాలు, బూతుల వద్ద అధికారులు ,పోలింగ్ సిబ్బంది తీసుకబోయే జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తాహాసీల్దార్ ఎంఎ ఫారుక్, ఎంపీఓ శ్రీనివాస్, అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ కార్యక్రమం..

**సూర్య బోయినపల్లి**



మండలం కొడురుపాక రైతు వేదిక నందు 2వ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు-2025, పిఓ, ఓపిఓలకు శిక్షణ యండి శారీఫోద్దీన్, పరిశీలకులు జిల్లా పంచాయతి అధికారి, ఎంపీడీవో,అడిషనల్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ బి.జయశీల అధ్యక్షతన నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో యం.పి.ఓ శ్రీధర్, ఎంఈఓ శ్రవణ్ కుమార్, టి ఓ టి లుగా బాల్ రెడ్డి శ్రవణ్ కుమార్, శ్రీధర్, సురేంద్ర స్వామిల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ ఆలీఖాన్ కు మద్దతుగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



అమీర్ అలీఖాన్ పై తప్పుడు కేసులు తొలగిపోయి కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చి తిరిగి ఎమ్మెల్సీ పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తూ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాళ్లపేట తురక కాశలు స్థానిక మజీద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్ ఆదేశాల మేరకు పేదల పెన్నిటి అయినటువంటి అమిర్ అలీ ఖాన్ పై పెట్టిన తప్పుడు కేసులు తొలగిపోయి అల్లా దయవల్ల మళ్లీ ఎమ్మెల్సీగా పదవి రావాలని అల్లాను ప్రత్యేకంగా ప్రార్థన చేసినట్లుగా తెలిపారు.

## మహిళా సాధికారత సదస్సులో "సత్య ప్రసన్నారెడ్డి"

**సూర్య రామడుగు**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో మహిళా సాధికారత బలోపేతంపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట రాం రెడ్డి మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య. వేములవాడ**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ నాయకులు, సంఘ స్వామి యాదవ్, అబ్దుల్ రజాక్, మైలారం రాము, మద్రిపల్లి రాజు, కొక్కుల రాజు, రాజేశం, నరేష్ తదితరులు ఉన్నారు.

## రియాజ్ దమ్ముంటే 28న చర్చకు రా

**- ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు**

**సూర్య. సెంటినరీ కాలనీ**



హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ దమ్ముంటే ఈ నెల 28న గోదావరిఖని లోని ప్రెస్ క్లబ్ లో చర్చలకు రమ్మని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు సవాల్ విసిరారు. సెంటినరీ కాలనీ శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రియాజ్ అహ్మద్ ఏఐటియుసి ని విమర్శించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ యూనియన్ ఎక్కడ మోసం చేసిందో, ఎక్కడ దగా చేసిందో నిరూపించాలని సవాల్ విసిరారు.

# ఈ నెల 29న సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు

## -34 శాతం కింద రూ.891 కోట్లు చెల్లించనున్న యాజమాన్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాల్లో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ ను ఈ నెల 29వ తేదీన చెల్లించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి నికర లాభాలను ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల రూపాయల నికర లాభాలు సాధించగా, దీనిలో సింగరేణి సంస్థ చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ.4,304 కోట్లను కేటాయించడం జరిగిందని, మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్ము అనగా రూ. 819 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34 శాతం లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610/- వరకు లభిస్తాయి. గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా రూ.8,289 మేర లాభాల బోనస్ లభించనుండటం విశేషం. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి రూ.1,87,321/- లాభాల బోనస్ చెల్లించడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది రూ.5,500 బోనస్ ను కూడా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లించింది. కార్మికుల పనితీరు ను బట్టి ఈ లాభాల వాటా చెల్లించనున్నారు.

## కనకదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన

**సూర్య జగిత్యాల:**



కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్క%శీ%దమాత రూపంలో కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా సాయంత్రం వేదపండితులు నంబి వేణుగోపాల చార్యా కౌశిక, గోవిందుల రాధాకృష్ణ ల ఆధ్వర్యంలో అమ్మవారికి మాతలచే సామూహిక కుంకుమార్చన తో మంగళవాయిద్యాలు వేలాది భక్తులకు అమ్మవారు దేదీప్య మానంగా ముగ్గురమ్మల మూలపుటమ్మ శోభాయ మానంగా కళకళలాడుతూ భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ జరిగిందని కనక దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మండల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండలంలోని గుల్లకోట గ్రామంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రజక సంఘం ,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ .ఆమె పోరాట స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం జరిగిందని , తెలంగాణలో రాచరిక వ్యవస్థ చేసిన అరాచకంపై పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె త్యాగాల్ని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, మొండయ్య,పెద్దయ్య ,గంగయ్య నాగరాజు సత్తయ్య , సంతోష్, లస్మయ్య ,బక్కవ్వ,, కుల సంఘ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**సూర్య ఎలిగేడు**

భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అణగారిన వర్గాలకు ఆదర్శంగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ( చాకలి)ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం ఎలిగేడులో ఘనంగా జరుపుకున్నారు. భూస్వామ్య, పెత్తందార్ల అరాచకాలను ఎదిరించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ అలుపెరుగని పోరాటం చేసిన ఐలమ్మ తెగువ, స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముంజంపల్లి రాకేష్, అనిల్, ఓదెలు, మహేష్,రాజు, వివిధ కుల సంఘం నాయకులు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి వినోద్, బలంతుల శంకర్, గుజ్జుల నంబయ్య తదితరులు ఉన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన మరిమడ్ల గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**




కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామాభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు శుక్రవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తో చర్చించగా నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించి నట్లు మాజీ ఎంపిటిసి కోనేటి రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి దిలీప్, గంగాధర్, శ్రీనివాస్, రమేష్,వినోద్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ శ్రామికులు ఈ కేవైసీ చేయించుకోవాలి

**సూర్య కోనరావుపేట**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకంలో పనిచేసే శ్రామికులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో గ్రామ పంచాయతీలో ఈజీఎస్ కూలీల ఈ కేవైసీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని 28 గ్రామాల్లో 10782 మంది కూలీలు ఉన్నారని, వారందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కూలీలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆధార్ కార్డు తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించి సోమవారం లోపు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మంచికట్ల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ శశికాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కర్ర శ్యాం సుందర్ రెడ్డి

**రామడుగు**

తెలంగాణప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రామడుగు మండల శాఖ అధ్యక్షులుగా గోపాలరావుపేట గ్రామానికి చెందిన కర్ర శ్యాంసుందర్ రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య ప్రధానకార్యదర్శి దామెర మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్స్ గా బి.నరేందర్.డి బీరయ్య ఎన్నికలు నిర్వహించినారు.గౌరవ అధ్యక్షులుగా కర్ర రాజిరెడ్డి,మండల శాఖ అధ్యక్షులుగా కర్ర శ్యాం సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముదుగంటి రాజిరెడ్డి, కోశాధికారిగా కర్ర రాంచంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా దుద్దేనపల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా గోలి మధుసూదన్ రెడ్డి,ఎడవెల్లి ముకుందరెడ్డి,ఆర్గనైజినింగ్ సెక్రెటరీగా నాగరాజు మనోహర్,జాయింట్ సెక్రటరీగా జీ వీరారెడ్డి, పబ్లిక్ సెక్రెటరీగా పీచు రాంరెడ్డి ఎన్నికయినారు. నూతన అధ్యక్షులు కర్ర శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ 2024 మార్చ్ నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉద్యోగబెనిఫిట్స్ ఇవ్వాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, రావాల్సిన డి ఎ ఇవ్వాలని పిఆర్సి అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## సుద్దాల లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి.

### - ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెను గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే రజక సంఘం అధ్యక్షులు అల్వాల మల్లేశంను, రజక కులస్తులను శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు కచ్చకాయల మహేష్, సుమన్, ప్రదీప్, అన్వేష్, అభి, మంతెన సంతోష్, గోపు పర్శరాములు, గంగాధర్, రజక సంఘం నాయకులు ఆలువల రవి, రమేష్, నాయకులు ఉప్పుల ఆంజనేయులు, ఉప్పుల ప్రతి, కాదాసు నరసయ్య, కాదాసు అంజయ్య, మాసం బాబు, రాకేష్, ఎర్రబెల్లి నాగరాజు, మాసం సురేష్, సుంకరి మల్లేశం, చిలవేరి కిషన్, అలవాల తిరుపతి, రమేష్ రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు దృష్టి సారించాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా వారి తల్లిదండ్రులు దృష్టి సారించాలని పెద్దపల్లి బాలురుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు, ప్రస్తుతం సిలబస్ పూర్తి చేసుకున్న విధానం, ఎఫ్ఆర్ఎస్ విద్యార్థిని విద్యార్థుల క్రమశిక్షణ మొదలైన అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రుల సూచనలు సలహాలు రికార్డు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాల సాధనకు పిల్లలను తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని తల్లిదండ్రులను కోరారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న మౌలిక వసతుల కల్పనకు సంబంధించి వివరాలను తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ. శంకరయ్య, జి. సుధీర్ జి నరసింహారాజు, పి. మమత, పి. రాజేంద్ర ప్రసాద్, పి. రవీందర్ రెడ్డి, ఈ రవి, వి. రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య రామడుగు**



చాకలి ఐలమ్మ 130వజయంతి సందర్భంగా బిజెపి పశ్చిమ జోన్ ఇన్చార్జి జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్లోని బిజెపి జెండా గద్దె వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బిజెపి నాయకులు జాడి బాల్ రెడ్డి,నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశఅరాచక పాలనకు, భూస్వామ్య వ్యవస్థకు , వెట్టి చాకిరి విముక్తి కొరకు పోరాడిన తెలంగాణ వీర వనిత మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు ఖచ్చు మధు, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, బండ రాకేష్, రెంటాల కేశవరెడ్డి, ఏ,మాధవరెడ్డి, విద్యాసాగర్, ఓ, చందర్, ఏ , సుధాకర్ రెడ్డి,మొగిలి లక్ష్మణ్, భగత్ సేన పాల్గొన్నారు

## యాదవ సంఘం భవన పనులకు రూ.5 లక్షల నిధులు

### - రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**సూర్య జూలపల్లి**

మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో యాదవ సంఘం భవన మిగులు పనుల కొరకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం యాదవ సంఘం నాయకులకు మంజూరు పత్రం అందజేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశ్వర్లు మాట్లాడుతూడిఎంఎఫ్టి నిధులతో యాదవ సంఘం భవన అభివృద్ధి పనులకే కాకుండా గ్రామంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మ రాజేశం,కత్తెర్ల కొమురయ్య, కత్తెర్ల రాజేశం,మోహన్,కొమ్మ నర్సయ్య, ఆవుల మల్లేశం తదితరులు ఉన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం.

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మను



స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, రాంమూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసుకోవాలి.

### - జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని, లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తమ డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆద్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం ఎత్తివేయాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని నినాదాలు చేశారు. జిపి కార్మికులకు బ్యాంకు అకౌంట్ల ద్వారా వేతనాలు చెల్లించాలని నినదించారు. పండుగ పూట తమ కుటుంబాలు పస్తులు ఉండకుండా బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీపెల్లి రవీందర్, ఎండి కాజా, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర మరవలేనిది

## - బిజెపి,రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని,బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి,అన్నారు.ఎ ల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి,నియోజకవర్గంలోని, ఎల్లారెడ్డి, లింగంపెట మండలాల్లో పైడి ఎల్లారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఐలమ్మ చేసిన త్యాగం మరువలేదని ఆమె రగిలించిన స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి రాజదాస్ రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ తో పాటు బిజెపి కార్యకర్తలతో కలిసి ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డిఓ పార్థసింహా రెడ్డి తో మాట్లాడి భారీ వర్షాలతో విపత్తుకు గురి అయిన పేదలను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారీ స్థాయిలో పంట నష్టం జరిగిందని వేల ఎకరాలు పంట మునిగిపోం ఖందని పదుల సంఖ్యలో ఇల్లు వందల సంఖ్యలో పాక్షికంగా వంశం అయ్యాయని దాదాపు నెల రోజులవుతున్న



ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోలేతుందని పైడి ఎల్లారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ,ఎల్లారెడ్డి మండల బిజెపి,నాయకులు, మండల అధ్యక్షుడు నర్సింలు,పట్టణ అధ్యక్షుడు,రాజేష్ రాష్ట్ర నాయకులు బాలకిషన్ లింగంపేట్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ శంకర్ సీనియర్ నాయకులు, రాజ్ దాస్, ఆకుల కిష్టయ్య, సోమారం రాజు దత్తురామ్, కుసలకంటి,శంకర్,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఇందూర్ డిచ్పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సర్వసభ్య సమావేశం

**సూర్య ఇందూర్**

ఇందూరు డిచ్పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి నిజాంబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటదని వారన్నారు. అంతేకాకుండా ఈ ఎఫ్ఈఓ లో 750 మంది రైతులు ఒక్కతాటిగా ఉండి మీరు చేసే ప్రతి పనికి ప్రభుత్వం నుండి ఏమైనా సహాయ సహకారాలు అందిస్తామని వారన్నారు. మార్కెట్ కమిటీలు ఇంతకుముందున్న ప్రభుత్వంలో సంచికి నాలుగు రూపాయలు తీసుకునేవారు ఈరోజు మేము వచ్చినప్పటి నుంచి దాన్ని తీసేయడం జరిగింది. ఇంకా రైతులు కలిసికట్టుగా ఉండి వారు పండించే ధాన్యని మా మార్కెట్ కమిటీ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. రైతులను ఆదుకొనుటలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని వారన్నారు. ఆకుల పాపయ్య మాట్లాడుతూ రైతులంత ఐక్యమై ఆందోళనలు చేసిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు దేశవ్యాప్తంగా 10 వేల సంఘాలను ఏర్పాటు చేసింది అని వరన్నారు. రైతులందరు కలిసి ఒక్క సంగంగ ఏర్పడి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ద్వారా ఇస్తామన్నారు. చైర్మన్ అగ్గు చిన్నయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో అభివృద్ధికి కొరకు కృషి చేస్తామని వరన్నారు. భవిష్యత్తు లో బెల్లం తయారీ కేంద్రం ఏర్పాటు చేయాడానికి తగిన కృషి చేస్తున్నామని దాని కొరకు రైతులు చెరుకు పండించేందుకు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు వేల్పూర్ భూమయ్య, కొట్టె గంగాధర్, మామయి రాజన్న, దేవాసామి, పెంటజీ, కృష్ణాగౌడ్, పద్మ, రజిత, సూర్య రెడ్డి, సాయరెడ్డి,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు




## భక్తులకు మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు..!

### - స్థానిక వైశ్య భవన్ లో మహాలక్ష్మి దేవి పారాయణం చేస్తున్న

### - ఆర్యవైశ్య మహిళలు, యువతులు,

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో దేవి నవరాత్రులు ఘనంగా భక్తితో జరుపుకుంటున్నారు అమ్మవారి మంటపాలు మరియు ఆలయాలు రాత్రిపూట విద్యుత్ కాంతితో మెరిసిపోతున్నాయి, ఎల్లారెడ్డి పట్టణం భక్తజనంతో కిటకిటలాడుతున్న వేల స్థానిక వైశ్య భవన్ లోని కన్యకా పరమేశ్వరి ఆలయం లో ఆర్య వైశ్యులు ముత్యాల పోచమ్మ ఆలయంలో, చైతన్య యూత్ , హిందూ యువ సేన, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణోత్తములచే ప్రత్యేక పూజలు , సామూహిక కుంకుమార్చన భక్తి భావంతో సాగాయి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, సామూహిక కుంకుమార్చన చేసి అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో భక్తి మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ప్రయత్నాలు జరిగాయని, భక్తి భావనలు మరింత బలపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమీయగా, ఉదయాన్నే ఆర్యవైశ్య మహిళలు యువతులు మంగళహారతులతో అమ్మవారిని దర్శించుకున్నారు, కుంకుమార్చన లో పాల్గొన్నారు, సాయంత్రం ఆర్యవైశ్య యువతి యువకులు మహాలక్ష్మి దేవికి నీరాజనాలు పలుకుతూ కోలలు వేస్తూ పాటలు పాడారు,కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా, ముత్యపు సుదర్శన్ గుప్తా, కూర విట్టల్ గుప్తా, నంగునూరు శ్రీనివాస్ గుప్తా, ఉప్పల సంతోష్ గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తా, కుకునారపు రాజులు గుప్త, సిద్ధి శ్రీధర్ గుప్తా, జిక్షాని దత్తు గుప్త, శ్రీనివాస్ గుప్తా, పాటు తదితర వ్యాపారవేత్తలు మరియు చైతన్య యూత్, హిందూ యువ సేన సభ్యులు ప్యాలాల(కొండం గారి) రాములు, సంగమేశ్వర్, పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జున్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాళ్, మహిళలు పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం.

### - జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-27( సంవత్సరాలకు గాను) నూతన మద్యం పాలసీలను ప్రకటించడంతో జిల్లాలో నూతన మద్యం దుకాణాలు(%ూ%4 షాప్)కు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి వెల్లడించారు.. శుక్రవారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లాలో మొత్తం 102 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు.నిజామాబాద్-36,ఆర్మూర్-25బోధన్-18,భీంగల్-12,మోర్తాడ్-11,షాపులు ఉన్నాయన్నారు. ఎస్,టీ,,ఎస్ సి,గౌడ్ సమాజిక వర్గాలకు కేటాయించిన మద్యం దుకాణాలు:24,ఎస్ టీలకు -2 (జి.సీరియల్ నం.65, 100) ఎస్సీలకు -11(జి.సీరియల్ 2.08,10,15,27,42,49,59,6 7,69,84, 86) 11(జి.సీరియల్ 226,53,60,71,78,80,82,83,92,95 ,101) చేసుకోవాలన్నారు. వీటికి కావాల్సిన డాక్యుమెంట్స్. 1.3 లక్షల (నాన్ రిఫండబుల్) ఒరిజినల్ డి.డి/చలాన్.2.సెల్ఫ్ సెర్టిఫైడ్ ఆధార్/పాన్ కార్డ్. 3.3 కలర్ పాస్ పోర్ట్ సైజు ఫొటోస్.4.రిజర్వ్డ్ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోనుటకు ప్రభుత్వం నుండి జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రము.ఉండాలన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరినుంచనున్నట్లు తెలిపారు.ఈ దరఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ,సుభాష్ అందజేయాలన్నారు. నగర్,నిజామాబాద్.కార్యాలయంలో దరఖాస్తులు ముగింపు తేదీ:అక్టోబర్ 18 వ తేదీ వరకు ఉంటుందని వెల్లడించారు. భారతీ గార్డెన్స్, హైదరాబాద్ రోడ్,రాంనగర్,లో అక్టోబర్ 23 వ తేదీ న డ్రా తీస్తామన్నారు.ఈనూతన మద్యం దుకాణాలు డిసెంబర్ 1 వ తేదీ నుండి ప్రారంభం అవుతాయన్నారు. అదేవిధంగా నందిపేట్ లో ఒక మద్యం షాపును తగ్గించి నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామంలోని వైన్స్ ను తొలగించి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని ద్వారకానగర్ వైన్స్ ను ముబారక్ నగర్ లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.బాల్కొండ మండల కేంద్రంలోని వైన్స్ ను మోపాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ స్వప్న,గుండప్ప,మల్లేష్ భాస్కర్ రావు,ఎక్సైజ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.